www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | బుధవారం 23, జులై 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 280 | పేజీలు: 08 | వెల: 5/

విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

యాదాద్రి భువనగిరి: యాదగిరిగుట్ట, యాదగిరిగుట్ట టౌన్, యాదగిరిగుట్ట రూరల్, బొమ్మలరామారం, గుండాల, అడ్డగూడూరు, ఆలేరు, భువనగిరి, భువనగిరి రూరల్, బీబీనగర్, తిరుమలగిరి, స్వర్ణగిరి దేవాలయం, రాజాపేట మండలాల విలేకర్లు కావలెను.

నల్లగొండ : చిట్యాల, నార్కట్‌పల్లి, కనగల్, తిప్పర్తి, మిర్యాలగూడ, మిర్యాలగూడ రూరల్, మాల్, మర్రిగూడెం, చింతపల్లి, గుర్రంపోడు, కోదాడ, సూర్యాపేట, నకిరేకల్, కట్టంగూర్, హుజూర్‌నగర్, మఠంపల్లి, త్రిపురారం, చందంపేట, దిండి మండలాలలో రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183



# పట్టణాల్లో ఇందిరమ్మ ఇండ్లు

- మొదటి దశలో జిహెచ్ఎంసీ పరిధిలో
- జీవనోపాధికి ఇబ్బంది లేకుండా పేదలు ఉన్నచోటే జి౦3 పద్ధతిలో ఇండ్ల నిర్మాణం
- స్థలాల గుర్తింపుపై నాలుగు జిల్లాల కలెక్టర్లతో సమావేశం
- రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, జూలై 22 (వార్త వేదిక సూర్య):
గ్రామీణ ప్రాంతాల్లో మొదటి దశ ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ కొలిక్కి వచ్చిన నేపథ్యంలో పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై దృష్టి సారించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

పేద ప్రజల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసిస్తున్న చోటనే జి౦3 పద్ధతిలో ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి అవసరమైన కార్యాచరణను సిద్ధం చేస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం నాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో హౌసింగ్ అధికారులతోపాటు జిహెచ్ఎంసీ కమీషనర్, హైదరాబాద్, రంగారెడ్డి, మల్కాజ్ గిరి మేడ్చల్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌లతో పట్టణాలలో ఇందిరమ్మ ఇండ్లు, 2 బిహెచ్‌కే ఇండ్లపై సుదీర్ఘంగా సమీక్షించారు.

పట్టణాల్లోని మురికివాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడుతున్నారని ముఖ్యంగా హైదరాబాద్‌కు దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఇష్టపడడం లేదన్నారు. గత ప్రభుత్వంలో కేటాయించిన ఇళ్లలోకి పేదలు వెళ్లడం లేదని, ఈ అంశాలన్నింటినీ దృష్టిలో పెట్టుకొని త్వరలో మొదటిదశ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభిస్తామని తెలిపారు.

మిగతా 2లో..

# కాంగ్రెస్ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ

- కాంగ్రెస్ మాట ఇస్తే అమలు చేస్తుంది
- కాంగ్రెస్ మాట ఇచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది
- కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి నూతన రేషన్ కార్డులు ఇస్తుంది
- కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు నిజమైన న్యాయం
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి




చౌటుప్పల్, జూలై 22 (వార్త వేదిక సూర్య):
కాంగ్రెస్ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ అని, కాంగ్రెస్ మాట ఇస్తే అమలు చేసి తీరుతుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని బీఆర్కే కన్వెన్షన్ హాల్లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి నూతన రేషన్ కార్డుల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల కోసం ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు ఎదురు చూస్తున్నారు, కులాలకు, పార్టీలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత పది సంవత్సరాలుగా చితికిపోయిన ఆర్థిక వ్యవస్థను బాగు చేసుకుంటూనే.. నిరుపేదలకు ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు.

గతంలో రేషన్ ద్వారా ఇచ్చే దొడ్డు బియ్యం దళారుల చేతిలోకి వెళ్తుందని, ప్రభుత్వ ఖర్చు చేసే ప్రతి పైసా నిజమైన పేదవాడికి ఉపయోగకరంగా ఉండాలని సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు.

మిగతా 2లో..



చౌటుప్పల్‌లో రేషన్ కార్డు పంపిణీకి హాజరైన ఎమ్మెల్సీ సత్యముకు పూల బొకే అందిస్తున్న అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఎమ్మార్వో వీరాభాయ్..

వార్త వేదిక సూర్య, చౌటుప్పల్

# ధన్‌ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

- జగ్‌దీప్ ఆయురారోగ్యాలతో ఉండాలని మోదీ ఆకాంక్ష



న్యూఢిల్లీ,జూలై22(వార్త వేదిక సూర్య): ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా సమర్పించగా.. మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దానికి ఆమోదం తెలిపారు. ఈ సమాచారాన్ని రాష్ట్రపతి కార్యాలయం హోంమంత్రిత్వ శాఖకు తెలియజేసింది. అలాగే దీనికి సంబంధించి త్వరలో నోటిఫికేషన్ జారీ కానుంది. అనారోగ్య కారణాలతో

మిగతా 2లో..

# బీసీలకు రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధం

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై వెనకడుగు లేదు
- ఎలాటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధం
- అవసరమైతే న్యాయపోరాటినికి కూడా వెనకాడం
- కేంద్రం దీనిని వెంటనే ఆమోదించి చిత్తశుద్ధి చాటాలి
- రామచంద్రరావు లీగల్ నోటీసులకు జడిసేది లేదు
- మీడియాతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క




హైదరాబాద్,జులై 22 (వార్త వేదిక సూర్య):
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. సచివాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. బిసి రిజర్వేషన్లలో వెనక్కి పోయే ప్రసక్తి లేదని అన్నారు. కులగణన అవసరం లేదని భాజపా మొదట మాట్లాడింది. తెలంగాణ ప్రభుత్వం, రాహుల్ గాంధీ ఒత్తిడితో జనగణనలో కులగణన చేరుస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ బిల్లుకు పార్లమెంట్‌లో అన్ని పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తాం. కులగణనను క్యాబినెట్‌లో, శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించాం. అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్‌లోనూ మద్దతు తెలపాలి. ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం పొందగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందుకెళ్తాం అని అన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గవర్నర్ ఆర్డినెన్స్ జారీ చేయగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందకెళ్తామని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో కొన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని, అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్లో కూడా పోరాటం చేయాలని కోరారు. ఈ బిల్లు త్వరగా ఆమోదం పొందే ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కుల గణన చేపడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని..

మిగతా 2లో..

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాలి

- ప్రభుత్వ లక్ష్యలు నెరవేరేలా కలెక్టర్లు కృషి చేయాలి
- పథకాల ఫలితాలు అందేలా క్షేత్రస్థాయి చర్యలు
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు మంత్రుల ఆదేశం

హైదరాబాద్,జులై 22(వార్త వేదిక సూర్య):
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం



ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి,

మిగతా 2లో..



# మీ వెంట మేముంటాం.. జనంలోకి వెళ్లండి

- డబుల్ ఇంజన్ సర్కారే మన లక్ష్యం
- కాంగ్రెస్‌బీఆర్ఎస్‌ను దోషులుగా నిలబెట్టండి
- మీ నిర్ణయాలకు మద్దతునిస్తాం
- తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కారు కోసం కదం తొక్కండి
- క్రమశిక్షణారాహిత్యాన్ని సహించవద్దు
- కొత్త కార్యకర్తలను తయారుచేయండి
- బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావుకు ఢిల్లీ బాసుల బాసట
- బిజెపి తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు ఢిల్లీ పర్యటన విజయవంతం

ఢిల్లీ, (వార్త వేదిక సూర్య):
కొత్తగా రాష్ట్ర పార్టీ పగ్గాలు చేపట్టిన ప్రముఖ న్యాయవాది ఎన్.రామచందర్‌రావు ఢిల్లీ పర్యటనలో జాతీయ నేతల మద్దతు లభించింది. తన ఆలోచనలు ఆవిష్కరించిన ఆయనకు అమిత్‌షా, నద్దా మద్దతు పలికారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు, తెలంగాణలో పార్టీ అభివృద్ధి కోసం ఒక రోడ్‌మ్యాప్‌ను వారికి వివరించినట్లు తెలిసింది. దానికి వారు భుజం తట్టి తమ మద్దతునిచ్చినట్లు సమాచారం.

'మీ నిర్ణయాలను ధైర్యంగా అమలుచేయండి. సమిష్టి నిర్ణయాలతో సమన్వయం చేసుకోండి. పనిచేసే కార్యకర్తలకు పదవులివ్వండి. అదే సమయంలో క్రమశిక్షణా రాహిత్యాన్ని క్షమించవద్దు. పార్టీ తర్వాతనే ఎవరైనా. రాష్ట్రంలో కాంగ్రెస్‌బీఆర్ఎస్‌ను ప్రజల ముందు దోషులుగా నిలబెట్టండి. జనంలోకి వెళ్లండి. మీ వెంట మేముంటాం.

మిగతా 2లో..



# జివో 49పై వెనక్కి తగ్గిన ప్రభుత్వం

- ఆదివాసీ గూడాల్లో ఆనందం
- తమ పోరాటం ఫలించందని సంబరం

ఆదిలాబాద్,జూలై22 (వార్త వేదిక సూర్య):
ఎక్కడో ఒకచోట పులి జాడలుకనిపిస్తేనే వణికిపోయిన గిరజనం ఇప్పుడు..కవ్వాల్ టైగర్ ఫారెస్ట్ జోన్ ప్రకటనతో చలించిపోయింది. తాము ఉన్న ఊళ్లు వదలాల్సి వస్తుందని ఆందోళన చెందారు. అందుకు జీవో 49కి వ్యతిరేకంగా ఉద్యమించారు. జిల్లా బంద్ చేపట్టారు.జీవో 49ని రద్దు

మిగతా 2లో..

# ఫోన్ ట్యాపింగ్ కేసు సిబిఐకి అప్పగించాలి


- మంత్రుల ఫోన్లూ ట్యాప్ అవుతున్నాయి
- బిఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్ డిమాండ్

హైదరాబాద్,జులై 22(వార్త వేదిక సూర్య):
ఫోన్ ట్యాపింగ్‌పై సిట్ విచారణ పారదర్శకంగా నడుస్తుందన్న నమ్మకం లేదని, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని బిఆర్ఎస్ తరపున కోరుతున్నట్లు ఆ పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ విషయమై గవర్నర్‌ను కలిసి విజ్ఞప్తి చేస్తామని.. హైకోర్టుకు నివేదిస్తామని

మిగతా 2లో..




పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు ఏవరైనా రిటైర్డ్ అవుతున్నారా ! అయితే వారికి మీరు శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా

మా వార్త వేదిక సూర్య దినపత్రిక ద్వారా తెలియజేయగలరు.

పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## చౌటుప్పల్ మండలానికి త్రాగు సాగునీరు అందించాలి

**- ఎమ్మెల్సీ నెలికంటి సత్యం**

**చౌటుప్పల్, జూలై 22 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మండలానికి త్రాగు సాగునీరు అందించే ప్రాజెక్టులను వెంటనే పూర్తిచేసి మండల ప్రజలకు త్రాగు సాగు నీరు అందించాలని ఎమ్మెల్సీ నెలికంటి సత్యం అన్నారు. మంగళవారం చౌటుప్పల్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాదుకు అతి దగ్గరలో ఉన్న చౌటుప్పల్ మున్సిపాలిటీలో త్రాగునీరు లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని మిషన్ భగీరథ పథకంలో భాగంగా చౌటుప్పల్ మండల కేంద్రంలో పైలాన్ ఏర్పాటు చేసినప్పటికిని మండలంలో పైప్ లైన్ వేయలేదన్నారు. 2011 సంవత్సరం జనాభాను దృష్టిలో పెట్టుకొని చౌటుప్పల్ మున్సిపాలిటీలో 30వేలు జనాభా ఉందని అప్పుడు నేటి కేటాయింపు చేశారని, ఇప్పుడు చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఒక లక్ష జనాభా ఉందని, ఈ జనాభా ప్రకారం నీటిని సరఫరా చేయాలని కోరారు అదేవిధంగా చౌటుప్పల్ మండలంలో పిలాయిపల్లి, కాలువ ద్వారా కొన్ని గ్రామాలకు సాగునీరు అందుతున్న, లక్కారం, తంగడిపల్లి, మల్కాపురం, నాగారం, పీపల్ పహాడ్, కైతాపురం. చెరువులకు నీరు మళ్ళించే డిండి ప్రాజెక్టు వెంటనే పూర్తి చేసి ఈ చెరువులను కృష్ణా జలాలతో నింపాలని ఎమ్మెల్సీ సత్యం డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, బదుల సుధాకర్, రొండి నరసింహ, కొండూరు వెంకటేష్, నీలం బిక్షపతి, దాసరి అంజయ్య, కాకి పాండు, బోయ మంకులు, దాసరి కృష్ణ, దాసరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్,జులై 22(వార్త వేదిక సూర్య):** తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ఫలితాలు రిలీజ్ అయ్యాయి. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా సచివాలయంలో ఫలితాలను విడుదల చేశారు. జూన్ 18 నుంచి 30వ తేదీల మధ్య ఆన్‌లైన్ మోడ్‌లో పరీక్షలు జరిగాయి. టెట్ పరీక్షకు మొత్తం 1,37,429 మంది హాజరయ్యారు. కాగా, కేవలం 33.98 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. 30,649 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు సిబిఐకి అప్పగించాలి

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలందరినీ అభద్రతాభావంలోకి నెట్టేశారని, భారత రాష్ట్ర సమితి కీలక నేతలతోపాటు రాష్ట్ర మంత్రుల ఫోన్లనూ ట్యాప్ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో ప్రవీణ్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఉల్టా చోర్ కొత్వాల్ కో ధాంటే అన్నట్లుగా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారం ఉందని ప్రవీణ్‌కుమార్ అన్నారు. బీఆర్ఎస్ కీలక నేతలతో పాటు.. తన మంత్రివర్గ సభ్యుల ఫోన్లు కూడా రేవంత్ రెడ్డి ట్యాపింగ్ చేయిస్తున్నారని తెలిపారు. మంత్రుల ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సౌత్‌ఫస్ట్ పత్రిక నిజాలు బయటపెట్టిందని పేర్కొన్నారు. ఇద్దరు మంత్రులు సరదాగా చేసుకున్న సంభాషణను సీఎం రేవంత్ రెడ్డి ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారని అన్నారు. ఈ క్రమంలోనే ఆ సంభాషణకు సంబంధించి ఓ మంత్రిని పిలిపించుకుని క్లాస్ తీసుకున్నారని చెప్పారు.

ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ చేస్తూనే రేవంత్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారు. దీనికి భాజపా కూడా మద్దతిస్తోంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు ప్రైవసీ లేకుండా పోయింది. సీఎం అక్రమ ఆదేశాలు, మెప్పు కోసం రాజ్యాంగ హక్కులను హరించేలా వ్యవహరిస్తున్న పోలీసు అధికారుల్ని వదలబోం. కేసీఆర్, కేటీఆర్ కాదు.. ప్రజల స్వేచ్ఛను హరిస్తున్న రేవంత్‌రెడ్డి ముందు జైలుకు వెళ్తారు. సిట్‌కు ఇప్పటికే నేను సమాధానం పంపించాను. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఒక్క అధికారినే పదే పదే విచారణకు పిలవడం సరికాదు. ఇతర అధికారులను కూడా పిలిచి విచారించాలని ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు.

## జివో 49పై వెనక్కి తగ్గిన ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

చేయాలని ఆదివాసీ, తుడుందెబ్బ సంఘాల ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లాలో సోమవారం నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఆసిఫాబాద్‌లో ఆదివాసీ, ఇతర సంఘాల నాయకులు ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ధర్నా చేశారు. కాగజ్‌నగర్‌లో ర్యాలీ తీశారు. మిగతా మండలాల్లో ఆదివాసీ, తుడుందెబ్బ నాయకులు నిరసనలు చేపట్టారు. మంచిర్యాల జిల్లా దండేపల్లిలో ఆదివాసీ, గిరిజన సంఘాలు రాస్తారోకో చేపట్టాయి. అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నెన్నెలలో జీవో ప్రతులను దహనం చేశారు. కాసిపేట మండలంలో బంద్ నడిచింది. ఆదిలాబాద్‌లో ప్రధాన వీధుల గుండా ఆదివాసీ నేతలు ర్యాలీలు నిర్వహించి దుకాణాలను మూసి వేయించారు. బస్టాండ్, బస్ డిపో ఎదుట ఆందోళన చేపట్టారు. గుడిహత్నూర్, ఉట్నూర్ మండల కేంద్రాల్లో వాణిజ్య సంస్థలు మూతబడ్డాయి. ఈ క్రమంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. చివరకు జీవోను రద్దు చేసేలా చేశారు. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయాలనుకున్న టైగర్ కన్జర్వేషన్ జోన్ విషయంలో సర్కారు వెనక్కి తగ్గింది. సుమారు 330 గ్రామాలను ప్రభావితం చేయనున్న ఈ పులుల సంరక్షణ కేంద్రంపై ఆదివాసీల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడంతో ప్రభుత్వం పునరాలోచనలో పడింది. టైగర్ రిజర్వ్ ఏర్పాటు కోసం తీసుకువచ్చిన జీవో 49ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. జీవో 49 విషయంలో ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో కలెక్టర్ నుంచి సేకరించిన తాజా నివేదిక మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్, కెరమెరి, రెబ్బెన, తిర్యాణి, కాగజ్‌నగర్, సిర్పూర్, కర్జెల్లి, బెజ్జూర్, పెంచికల్‌పేట్ రేంజ్‌లో లక్షా 49 వేల హెక్టార్లను టైగర్ రిజర్వ్‌లోకి మారుస్తూ గత నెల 30న ప్రభుత్వం జీవో 49ని ఇచ్చింది. దీనిని వ్యతిరేకిస్తూ స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. దీంతో 330 ప్రభావిత గ్రామాల్లో నెలకొన్న పరిస్థితులపై అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆదిలాబాద్ ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సమగ్ర వివరాలను సేకరించారు. వాస్తవ పరిస్థితులను సీఎం రేవంత్‌రెడ్డికి వివరించారు. దీంతో జీవో 49ని తాత్కాలికంగా నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాగా, జీవో 49 నిలుపుదలపై హర్షం వ్యక్తం చేస్తూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజాప్రతినిధులు సీఎం రేవంత్‌రెడ్డిని సోమవారం కలిసి కృతజ్ఞతలు తెలపడంతో పాటు సన్మానించారు. సహకరించిన మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, కొండాసురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌కు.. ఎమ్మెల్సీ దండె విఠల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే అత్రం సక్కు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణలో మూడ్రోజులు భారీ వర్షాలు

**హైదరాబాద్,జులై 22(వార్త వేదిక సూర్య):**
ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో తెలంగాణలో మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాష్ట్రంలో పలు జిల్లాలకు ఇవాళ రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వాతావరణ శాఖ సంచాలకురాలు డాక్టర్ నాగరత్న తెలిపారు. కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు తెలిపారు. ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయన్నారు. వీటికి ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు.

# పట్టణాల్లో ఇందిరమ్మ ఇండ్లు

(మొదటి పేజీ తరువాయి)

పట్టణ పరిధిలోని మురికివాడల్లో నివసిస్తున్న వారికి అక్కడే జి+3 పద్ధతిలో ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి వీలుగా స్థలాలను గుర్తించాలని సూచించారు. ప్రభుత్వ స్థలాలు, ప్రైవేటు వ్యక్తులకు చెంది పేదల అధీనంలో ఉన్న స్థలాలతో పాటు కబ్జాకు గురైన ప్రాంతాలను కూడా గుర్తించాలని, అదేవిధంగా భూదాన్ భూములను పేదల ఇండ్ల కోసం వినియోగించే వెసులుబాటు ఉన్నందున అటువంటి భూములను గుర్తించి సాధ్యమైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని దీనికోసం ప్రతి జిల్లా కలెక్టర్ తమ పరిధిలో ఒక ప్రత్యేక అధికారిని నియమించుకోవాలని సూచించారు. జిహెచ్ఎంసీ పరిధిలో గల 166 మురికివాడలలో సుమారు 42,432 మంది నివసిస్తున్నారని , ఇంతవరకు హైదరాబాద్ జిల్లాలో 106, సంగారెడ్డిలో 5, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 12, రంగారెడ్డిలో 26 మురికివాడలలో సర్వే నిర్వహించి 25,501 కచ్చా ఇండ్లలో పేదలు ఉంటున్నట్లు అధికారులు గుర్తించారని తెలిపారు. దీనిపై మరింత లోతైన పరిశీలన జరిపి ఎన్ని మురికివాడల్లో ఎంత భూమి అందుబాటులో ఉంది, జి+3 పద్ధతిలో ఎన్నిఇందిరమ్మ ఇండ్లు నిర్మించవచ్చు అనే అంశాలపై ఈనెలాఖరు లోగా పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కో నియోజకవర్గానికి తొలి విడతగా ఇచ్చినట్లు 3,500 ఇండ్లకు బదులు పట్టణ నియోజకవర్గాల్లో జనాభాను దృష్టిలో పెట్టుకొని అద నంగా ఇండ్లను మంజూరు చేయాలని నిర్ణయించామని మంత్రిగారు తెలిపారు. 2 బిహెచ్‌కె ఇండ్లకు సంబంధించి సంగారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరిల్లో కేటాయించిన వాటిలోకి హైదరాబాద్‌లో నివసిస్తున్నవారెవరూ అక్కడికి వెళ్లడం లేదని ఫలితంగా 30 వేల ఇండ్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇండ్ల కేటాయింపు పొంది అక్కడ నివసించని వారందరికీ నోటీసులు జారీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

అసంపూర్తిగా ఉన్న 2 బి హెచ్ కేలను పూర్తిచేయాలని అలాగే వాటర్, కరెంట్, డ్రైనేజ్ వంటి కనీస వసతులను కల్పించి మిగిలి పోయిన 2 బిహెచ్‌కే ఇండ్లను ఆగస్టు నెలాఖరులోగా కేటాయింపులు పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ సెక్రటరీ విపి గౌతమ్, జిహెచ్ఎంసీ కమీషనర్ ఆర్‌వి కన్నన్, నాలుగు జిల్లాల కలెక్టర్లు, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా హౌసింగ్ కాలనీస్ ఇన్స్‌పెక్షన్ యాప్‌ను మంత్రి పొంగులేటి ప్రారంభించారు.

# కాంగ్రెస్ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ

(మొదటి పేజీ తరువాయి)

రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే బాధ్యత నాదన్నారు. ఆరు గ్యారెంటీలు ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నామని, అర్హులైన ఒక్క పేదవాడికి కూడా అన్యాయం జరగొద్దని, రేషన్ కార్డులు ఎలా ఇస్తున్నామో, ఇందిరమ్మ ఇల్లు ఎలా ఇస్తున్నామో.. రాబోయే కాలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇప్పిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కొట్లాడి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వాళ్లకి 10 సంవత్సరాలలో నిరాశే మిగిలిందని, ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలన్నీ తప్పకుండ నెరవేరుస్తా మన్నారు. బిఆర్ఎస్ పదేళ్ళ అధికారంలో ఉన్న ఇల్లులు ఇవ్వలేదు, రేషన్ కార్డులు ఇవ్వలేదు, మహిళలకు ఉచిత ప్రయాణం ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే పేదలకు నిజమైన న్యాయం జరుగుతుందని, మీ ఆశీర్వాదం కాంగ్రెస్ పార్టీ పైన ఉండాలి.. మీ జీవితంలో మార్పు తీసుకొస్తుందని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు.

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక్క నూతన రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు... కనీసం రేషన్ కార్డుల్లో కొత్త పేర్లు కూడా యాడ్ చేయలేదని, ప్రజా ప్రభుత్వం ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నూతన రేషన్ కార్డులు అందించడం అభినందనీయమన్నారు. పేద ప్రజలకు సన్నబియ్యం అందించడం మంచి పరిణామం, గత ప్రభుత్వ మాదిరిగా కక్షపూరితంగా కాకుండా ఈ ప్రభుత్వంలో నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించాలని అధికారులను కోరుతున్నారు, ఇండ్ల విషయంలో కానీ, రేషన్ కార్డుల విషయంలో కానీ గత ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబించిందన్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పార్టీలకతీతంగా





సంక్షేమ పథకాలు అందాలని అధికారులకు చెప్పడం హర్షించనీయ పరిణామని, ఎమ్మెల్యే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ ప్రజల్లో ముందుకెళ్తున్నారని ఎమ్మెల్సీ సత్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో శేఖర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల తహసిల్దార్ వీరాబాయి, మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి,





మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, నాయకులు పబ్బు రాజు గౌడ్, భత్తుల విప్లవ కుమార్, సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, బొడిగ అరుణ బాలకృష్ణ, కొయ్యడ సైదులు గౌడ్, బండమీది మల్లేశం, మొగుదాల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మీ వెంట మేముంటాం.. జనంలోకి వెళ్లండి

(మొదటి పేజీ తరువాయి)

మోదీ సర్కారు ఆయా గ్రామాలు, పట్టణాలకు అందిస్తున్న అభివృద్ధి ఫలాల గురించి చెప్పండి. కొత్త నాయకులను తయారు చేయండి. నాయకులు హైదరాబాద్‌లో కాకుండా క్షేత్ర స్థాయిలోనే ఉండేలా కార్యాచరణ రూపొందించండి. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కారు వచ్చే వరకూ విశ్రమించవద్దు" అని బీజేపీ నాయకత్వం రామచందర్‌రావుకు దిశానిర్దేశం చేసింది. బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎన్. రాంచందర్ రావు తొలిసారిగా ఢిల్లీ పర్యటన చేశారు. రెండు రోజుల పాటు కొనసాగిన ఈ పర్యటనలో బిజెపి జాతీయ నాయకత్వాన్ని మర్యాద పూర్వకంగా కలిసిన ఆయన, పార్టీని రాష్ట్రంలో బలోపేతం చేయడంపై కీలకంగా చర్చించారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) సంతోష్ జీ, జాతీయ సహ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) శివప్రకాష్ జీ, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సునీల్ బన్సల్, జాతీయ కార్యదర్శి అర్వింద్ మీనన్ తో సమావేశమయ్యారు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. రాష్ట్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లే దిశగా జాతీయ నాయకులు కీలక సూచనలు ఇచ్చారు. ఈ సంద ర్భంగా కేంద్ర మంత్రులతోనూ రాంచందర్ రావు సమావేశమ య్యారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ , కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ రు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ , కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి , కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని కలిసిన ఆయన.. రాష్ట్ర అభివృద్ధి, కేంద్ర పథకాల అమలు వంటి ప్రజల ప్రయోజనాలను గూర్చి విశేషంగా చర్చించారు. ఈ పర్యటనలో బిజెపి జాతీయ నాయకత్వం పూర్తి మద్దతు అందిస్తుందని స్పష్టం చేసింది. తెలంగాణలో బిజెపి ని బలోపేతం చేయడం, కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన వైఫల్యాలను ప్రజల్లో బహిర్గతం చేయడంతో పాటు ప్రజాసమస్యలపై పోరాటాలు చేసేలా స్పష్టమైన మార్గదర్శనం లభించింది. రెండు రోజుల పర్యటన విజయవంతంగా ముగిసిన తర్వాత రాంచందర్ రావు ఢిల్లీ నుండి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ పర్యటనలో బిజెపి జాతీయ నాయకత్వం పూర్తి మద్దతు అందిస్తుందని స్పష్టం చేసింది. తెలంగాణలో బిజెపి ని బలోపేతం చేయడం, కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన వైఫల్యాలను ప్రజల్లో బహిర్గతం చేయడంతో పాటు ప్రజాసమస్యలపై పోరాటాలు చేసేలా స్పష్టమైన మార్గదర్శనం లభించింది. రెండు రోజుల పర్యటన విజయవంతంగా ముగిసిన తర్వాత రాంచందర్ రావు ఢిల్లీ నుండి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అయ్యారు.

# బీసీలకు రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ఆయన చెప్పిన మాట ప్రకారమే రాష్ట్రంలో అధికారంలోకి రాగానే కుల గణన నిర్వహించామని గుర్తు చేశారు. జాతీయ స్థాయిలో కులగణన అంశం తెరపైకి రావడంలో తెలంగాణ రాష్ట్రానిది కీలక పాత్ర అని పేర్కొన్నారు. తెలంగాణలో కులగణన చేసిన తర్వాతే దీనిపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైందన్నారు. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించామని అందుకే తెలంగాణను చూసి కేంద్ర ప్రభుత్వం కూడా కుల గణన చేస్తామని ప్రకటించిందన్నారు. తెలంగాణ జరిగిన విధానమే రేపు దేశవ్యాప్తంగా అమలు కానుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కులగణన, జనగణన చేయడానికి ఇంకా చాలా సమయం ఉందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఏవైనా న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కొవడానికి కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రభుత్వం చేసిన కులగణన సర్వే దేశానికి మార్గదర్శకంగా నిలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు.భారత రాష్ట్ర సమితి ప్రజలను మభ్యపెట్టింది. అందరూ అలాగే చేస్తారని ఆ పార్టీ నేతలు అనుకుంటున్నారేమో. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాం. అందుకే తెలంగాణను చూసి కేంద్రం కూడా కులగణనను ప్రకటించిందని భట్టి అన్నారు. రాష్ట్ర భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావుకు బీసీలంటే చిన్నచూపు ఉన్నట్లుంది.

ఆయన పంపిన లీగల్ నోటీసులకు ఎలా సమాధానం చెప్పాలో నాకు తెలుసు. నోటీసులకు భయపడేది లేదని కౌంటర్ ఇచ్చారు. నోటీసులు అందిన తరువాత ఏవిధంగా సమాధానం చెప్పాలో తనకు తెలుసన్నారు. రామచందర్ రావుకి దళితులన్నా బడుగు బహీన వర్గాలన్నా చిన్న చూపని విమర్శించారు. రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకోవడానికి రామచందర్ రావు కూడా కారణమంటూ ఇటీవల భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రివార్డుగా బీజేపీ అధిష్ఠానం ఆయనకు తెలంగాణ చీఫ్ పదవి ఇచ్చిందని ఆరోపించారు.

రామచందర్ రావుకు తెలంగాణ చీఫ్ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్ఠానం ఒకసారి పునరాలోచించాలని భట్టి అన్నారు. భట్టి వ్యాఖ్యలను తప్పుబట్టిన రామచందర్ రావు తన న్యాయవాదితో లీగల్ నోటీసులు పంపించారు. మూడు రోజుల్లో బేషరతుగా క్షమాపణ చెప్పాలని.. లేకపోతే రూ.25 కోట్ల పరువు నష్టం దావా వేస్తానని రామచందర్ రావు నోటీసుల్లో హెచ్చరించారు. దీనిపై క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని సూచించారు.

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు

# పేదలకు చేరాలి

(మొదటి పేజీ తరువాయి)

వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి తదితరులు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని,క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీ పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హు÷నై ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో లబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. భూభారతిలో నమ్మో÷నై దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు.

నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యకార్యదర్శులు నదీమ్, ఎన్. శ్రీధర్, దానకిషోర్, నవీన్‌మిట్టల్, యోగితారాణా, క్రిస్టినా చొంగ్తూ, కార్యదర్శులు లోకేశ్‌కుమార్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, విపి గౌతమ్, పిసిసిఎఫ్ సువర్ణ, ఇ.శ్రీధర్, సృజన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ధన్‌ఖడ్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

ధన్‌ఖడ్ రాజీనామా చేస్తున్నాట్లుగా ప్రకటించారు. అయితే ఆయన రాజీనామాపై ఎలాంటి అనుమానాలు ప్రభుత్వం పక్షాన వ్యక్తం కాలేదు. సరికదా ఆయన ఆయురారోగ్యా లతో ఉండాలని కోరుకుంటున్నానని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఉప రాష్ట్రపతి పదవితో సహా వివిధ హోదాల్లో ధన్‌ఖడ్ దేశానికి సేవలు అందించారని అన్నారు. రాజ్యసభ ఛైర్మన్ హోదాలో పార్లమెంటు వర్షాకాల సమావేశాల తొలిరోజున కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ధన్‌ఖడ్.. రాత్రి కల్లా అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి వైదొలుగుతున్నట్లు అందులో పేర్కొన్నారు. వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తూ.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ)కు అనుగుణంగా నేను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నా. బాధ్యతల నిర్వహణలో నాకు అండగా నిలిచిన రాష్ట్రపతికి కృతజ్ఞతలు. పదవీకాలంలో మేం చాలా ప్రశాంతమైన, అద్భుతమైన వర్కింగ్ రిలేషన్‌ను కొనసాగించాం. ప్రధాన మంత్రి, మంత్రి మండలికి హృదయపూర్వక కృతజ్ఞతలు అని ధన్యవాదాలు చెప్పారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే ఆయన వైదొలగాలని నిర్ణయించుకున్నారు. దేశ 14వ ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన సోమవారం సాయంత్రం వరకూ ఆరోగ్యంగా కనిపించినప్పటికీ రాత్రికి అదే కారణంతో రాజీనామా చేయడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. ధన్‌ఖడ్ రాజీనామా ఊహించని పరిణామమని కాంగ్రెస్



వ్యాఖ్యానించింది. ఆరోగ్య అంశం కంటికి కనిపిస్తున్నా కనిపించనివి ఏవో దీనివెనక ఉండి ఉంటాయని అనుమానం వ్యక్తంచేసింది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## బాబుల్ రెడ్డి నగర్ బోనాల సందడి - వెండి తొట్టెలతో నల్ల పోచమ్మకు బోనం

### ప్రత్యేక పూజలతో కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 22(వార్త వేదిక సూర్య):** ఆషాడ మాస వేళ రాజేంద్రనగర్ డివిజన్‌లోని బాబుల్ రెడ్డి నగర్ అమ్మవారి భక్తితో మార్మోగింది. స్థానిక బొడ్రాయి నల్ల పోచమ్మ ఆలయంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన బోనాల వేడుకలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వెండి తొట్టెలతో బోనం సమర్పించి, ప్రత్యేక పూజలతో అమ్మవారికి ఘన నివాళులు అర్పించారు. ఈ ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అమ్మవారిని దర్శించి పూజలో పాల్గొన్నారు. అనంతరం భక్తుల నడుమ అయన మాట్లాడుతూ,బోనాలు మన సంప్రదాయాల ప్రతీక. ఈ వేడుకల్లో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉంది. ప్రతి ఇంట్లో శాంతి, సంతోషం వెల్లివిరియాలని అమ్మవారిని కోరుకుంటున్నా అని పేర్కొన్నారు. రమేష్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలు ప్రాంతంలో పండుగ సందడిని తలపింపజేశాయి. శ్రీనివాస్ రెడ్డి కి సన్మానించి, వారు విచ్చేయడాన్ని గౌరవంగా భావించినట్లు బాబుల్ రెడ్డి యూత్ టీం పేర్కొంది.

### వంద రోజుల ప్రణాళికలో భాగంగా

## 'వేస్ట్ టు ఆర్ట్' ప్రదర్శన

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 22(వార్త వేదిక సూర్య):** నార్సింగి పురపాలక సంఘం గౌరవ కమిషనర్ సార్ ఆదేశాల మేరకు వంద రోజుల ప్రణాళికలో భాగంగా



నార్సింగిలోని సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్‌లో మంగళవారం వేస్ట్ టు ఆర్ట్ పై ప్రత్యేక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు వేస్ట్ పేపర్లు, కప్పులు, ఇతర పునర్వినియోగ వస్తువులతో రూపొందించిన నూతన కళాకృతి బొమ్మలను ప్రదర్శించారు. ప్రతి ఒక్క బొమ్మ వెనుక ఆర్ట్ ఎలా తయారుచేసారో వివరంగా చూపించారు. ఇది పిల్లల సృజనాత్మకతకు చక్కటి వేదికగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుజాత, వార్డు అధికారులు బాలేశ్వర్ రెడ్డి, మంజుల, లచ్చిరం, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్లూరు మోడల్ స్కూల్‌ను పాఠశాలను సందర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

**కోరుట్ల, జూలై 22(వార్త వేదిక సూర్య):** కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో మోడల్ స్కూల్ ను కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ సందర్శించి వివిధ సమస్యలపై ఆరా తీశారు. సంబంధిత సమస్యలపై అధికారులతో మాట్లాడి. అలాగే స్కూల్‌లో విద్యార్థిని విద్యార్థుల. బాగోగులు వారిని అడిగి స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం స్కూల్‌లో డిజిటల్ పాఠ్యాంశాల తీరును విద్యార్థులతో




కలిసి పాఠాలను విన్నారు.పాఠశాలకు ఒక బస్ నడుస్తుందని విద్యార్థినులను వివరించిగా ఆర్టీసి డిపో మేనేజర్ గారితో పాఠశాల టైమింగ్స్ ని బట్టి ఇంకో బస్ నడపాలని తెలిపారు. స్కూల్‌లో ఎలక్ట్రిసిటీ సమస్య ఉన్నందువల్ల ఎలక్ట్రిసిటీ ఏడి తో మాట్లాడరు.హాస్టల్‌లో వాటర్ టాయిలెట్స్ సమస్య ఉన్నదని వివరించిగా స్పెషల్ ఆఫీసర్ రజితతో మాట్లాడి ఇట్టి సమస్యను త్వరితగతన పూర్తి చేయాలని కోరారు. ఎమ్మెల్యే తో పాటు కోరుట్ల మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ , మాజీ సర్పంచ్ అంజయ్య, మాజీ ఉపసర్పంచ్ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాబుల్ రెడ్డి నగర్‌లో ఆలయ కమిటీ ఎన్నిక

### అంకితభావంతో పనిచేస్తామని హామీ : అధ్యక్షులు కత్కరి శంకర్

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 22(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్, మైలార్‌దేవ్ పల్లి డివిజన్, బాబుల్ రెడ్డి నగర్: మంగళవారం బాబుల్ రెడ్డి నగర్‌లోని శ్రీ పోచమ్మ దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో, శ్రీ పోచమ్మ దేవాలయం మరియు శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవాలయాలకు నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. సెంట్రింగ్ కత్కరి శంకర్ (అధ్యక్షుడు), కింగిరి శేఖర్బి (ప్రధాన కార్యదర్శి), మరియు ప్రకాష్ (కోశాధికారి)గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కత్కరి




శంకర్ మాట్లాడుతూ, దేవాల యాల అభివృద్ధికి పూర్తి అంకితభావంతో పనిచేస్తామని స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యార్థం మరిన్ని వసతులు కల్పించడంతో పాటు, పూజా కార్యక్రమాలను నియమ నిబంధనలకు లోబడి, భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు కమిటీ నిరంతరం కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కమిటీ ఏర్పాటు దేవాలయాల నిర్వహణను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో కలెక్టర్లు కీలకం

### కలెక్టర్లతో వీ.సీలో మంత్రులు స్పష్టీకరణ

**సంగారెడ్డి, జూలై 22(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంత్రులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ పథకాల అమలు పురోగతిని సమీక్షించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ పి ప్రావీణ్య వీ.సీలో పాల్గొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, వసతి గృహాలలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై మంత్రులు సమీక్షిస్తూ, కలెక్టర్లకు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని, క్షేత్రస్థాయిలో వాటి అమలులో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని మంత్రులు స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంక్షేమ రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్ల నిర్వాహణపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ, వారంలో ఒకరోజు అధికారులు హాస్టళ్లలో బస చేయాలని ఆదేశించారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించేలా చూడాలన్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ ప్రక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు.




విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు.

మహాలక్ష్మి పథకంలో భాగంగా రేపటికి 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్ల కు నిర్వాహణ తీరును పర్యవేక్షించడంపై పలు సూచనలు చేశారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రగతిని మంత్రులు సమీక్షిస్తూ, ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కలెక్టర్లకు సూచించారు. ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో లబ్ధిదారునికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని అన్నారు.




ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. భూభారతిలో నమోద్కైన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , డీఆర్డీఓ జ్యోతి , గృహనిర్మాణ శాఖ పి డి చలపతిరావు ,జిల్లా వైద్యాధికారిణి గాయత్రీ దేవి ,పౌర సరఫరాల శాఖా జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్ , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ఐటి 2.0 తపాలా సేవలు ప్రారంభం


### - తపాలా ఎస్పీ శ్రీహరి

**సంగారెడ్డి, జూలై 22(వార్త వేదిక సూర్య):** సంగారెడ్డి జిల్లా కేంద్రమైన సంగారెడ్డి ప్రధాన తపాలా కార్యాలయం లో అధునాతనమైన నూతన తపాలా పరిజ్ఞానం ఐటి 2.0 సేవలను సంగారెడ్డి డివిజనల్ పోస్టల్ ఎస్పీ శ్రీహరి మంగళవారం నాడు ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వనలతో నూతన సేవలకు శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీకి అనుగుణంగా మెరుగైన సేవలను తపాలా శాఖ ఖాతాదారులకు అందించడమే పోస్టల్ శాఖ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు .డిజిటల్ సేవలను అందిపుచ్చుకొని వాటిని ఖాతాదారుల ముంగిట్లోకి చేరవేయడమే తమ లక్ష్యం అని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా తపాలా శాఖ ఎప్పటికప్పుడు మారుతూ సులభతరమైన సేవలను ఖాతాదాలకు అందిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మార్కెట్లో అతి తక్కువ ధరకు సేవలను అందించే ఏకైక డిపార్ట్మెంట్ పోస్టల్ డిపార్ట్మెంట్ అని కొనియాడారు. అనంతరం స్వయంగా తానే ఒక మనీ ఆర్డర్ ను బుక్ చేసి క్యూఆర్



ద్వారా నగదును చెల్లించి కౌంటర్లో రసీదును తీసుకున్నారు. పోస్ట్ ఆఫీస్ ను అందంగా అలంకరించిన తపాల సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ సావిత్రి, హెడ్ క్వార్టర్ ఏఎస్పి రఘువీర్, పోస్ట్మాస్టర్



సాయిలు, తపాల సిబ్బంది నాగరాజు, శ్రీనివాస్ గౌడ్,పరమేశ్వర్ ,రమేష్ ,మొయినుద్దీన్,నిషిత ,స్వీటీ ,కీర్తి ,ప్రవీణ్ కుమార్, ప్రణయ సిద్ధార్థ, వనజ, ప్రశాంత్, డి.శ్రీనివాస్, శంకర్,నరేష్, విష్ణు, స్వాతి, ఉమాకాంత్, కుషలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ పేదవాడికి ఆహార, ఆరోగ్యభద్రత కేఎల్ఆర్

### 25 నుంచి ఆగస్టు 10 వరకు రేషన్ కార్డులు

### బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం బీజేపీ కలిసిరావాలి

**మహేశ్వరం, జూలై 22(వార్త వేదిక సూర్య):** తెలంగాణ కార్మిక లోకానికి సైతం సీఎం రేవంత్ రెడ్డి, సర్కార్ అండగా నిలుస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. తుక్కుగూడ ప్యాబ్ సిటీ సహా మహేశ్వరం నియోజక వర్గంలో ఉన్న పరిశ్రమల్లో పనిచేసే లక్షలాది మంది కార్మికులకు ప్రమాద, ఆరోగ్యబీమాకు కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా కల్పించిందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10లక్షల వరకు ఆరోగ్యభద్రత, పేదలకు రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం ఇస్తూ... ఆహారభద్రత కల్పిస్తున్నామని కేఎల్ఆర్ తెలిపారు.ఈనెల 25 నుంచి ఆగస్టు 10 వరకు మండలాల వారీగా అర్హులైన లబ్ధిదారులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు లక్ష్మారెడ్డి, తెలిపారు.కాంగ్రెస్ సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులకు కిచ్చెన్న సూచించారు. బీసీ రిజర్వేషన్లు విషయంలో తెలంగాణ బీజేపీ నాయకత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రానికి, దేశానికి మేలు చేసేలా కాంగ్రెస్‌తో కలిసి రావాలని కేఎల్ఆర్ కోరారు. బీసీలకు 42శాతం, ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చట్టబద్దత చేసిందని గుర్తు చేశారు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.



### బ్రైట్ వండర్ ట్యూటోరియల్స్‌లో

# ఘనంగా జాతీయ జెండా దినోత్సవం

### త్రివర్ణ పతాక ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన

### విద్యార్థుల్లో దేశభక్తి వెల్లివిరిసేలా జెండా దినోత్సవం

**మైలర్‌దేవ్‌పల్లి, జూలై 22(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్‌లోని బ్రైట్ వండర్ ట్యూటోరియల్స్‌లో జాతీయ జెండా దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్‌దేవ్‌పల్లి భావన ఋషి కాలనీ శ్రీ మార్కండేయ ట్రస్ట్ భవనం ట్యూషన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భారత జాతీయ జెండా యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు జెండాలోని మూడు రంగుల అర్థాలను వివరించారు. కేశరియా రంగు – త్యాగాన్ని తెలుపు రంగు – శాంతి, సత్యాన్ని ఆకుపచ్చ రంగు – వృద్ధి, అభివృద్ధిని సూచిస్తాయని చెప్పారు. అలాగే జెండా మధ్యలో ఉన్న అశోక చక్రం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఇది ధర్మాన్ని, చలనాన్ని సూచించే నీలం రంగు చక్రంగా ఉందని తెలియజేశారు.

జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య సేవల్ని కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని



దేశభక్తి భావనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏర్వ కుమారస్వామి, టీచర్లు దివ్య, భార్గవి, అశ్విత పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాలలో పాల్గొన్న అందెల శ్రీరాములు యాదవ్

**మహేశ్వరం, జూలై 22(వార్త వేదిక సూర్య):** మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల్ బిజెపి అధ్యక్షుడు నిమ్మ అంజి రెడ్డి, ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా నిర్వహించినటు వంటి కార్యశాలలో ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల బిజెపి కన్వీనర్, మహేశ్వరం నియోజక వర్గ బిజెపి ఇంచార్జ్



అందెల శ్రీరాములు, హాజరై స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు, మండల మాజీ ప్రజా ప్రతినిధులకు, మండల నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మండల స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ లక్ష్మణ్ బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

### నాలాల అభివృద్ధి పనులు చేసేటప్పుడు కాలనీల, బస్తీల వాసులతో

# సమన్వయం చేసుకుంటూ పనులు కొనసాగించాలి

### - కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

**సికింద్రాబాద్, జూలై 22(వార్త వేదిక సూర్య):** ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం ద్వారా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి చొరవతో నిధులు లేక ఇబ్బందులు పడుతున్న కంటోన్మెంట్ బోర్డుకు సమకూరిన 303 కోట్ల రూపాయల తో కంటోన్మెంట్ నియోజకవర్గంలో చేపట్టనున్న అభివృద్ధి పనులపై ఈరోజు ఎమ్మెల్యే శ్రీగణేష్ బోర్డు సీఈవో తో చర్చలు జరిపారు. ముఖ్యంగా కూకట్ పల్లి నుండి వచ్చే నాలా,హస్మత్ పేట్, పికెట్ నాలాల అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం విషయాలపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే సీఈఓకు సూచించడంతో సీఈవో సానుకూలంగా స్పందించి వీటిపైనే ప్రధానంగా దృష్టి పెడతామని, నియోజకవర్గంలో ఎక్కడెక్కడ పనులు అవసరమో ఎమ్మెల్యేతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. అదేవిధంగా నియోజకవర్గంలో నాలాల అభివృద్ధి పనులు చేసేటప్పుడు ఆయా కాలనీల, బస్తీల వాసులను కలసి వారిని మెప్పించి, వారితో సమన్వయం చేసుకొని కొనసాగించాలని ఎమ్మెల్యే సూచించారు.ఎమ్మెల్యే వెంట కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్ ఉన్నారు.



# కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్‌కు సిపిఎం నివాళి



**రామన్నపేట, జూలై 22 (వార్తా వేదిక సూర్య):** కేరళ మాజీ ముఖ్యమంత్రి కమ్యూనిస్టు దిగ్గజం విఎస్ అచ్యుతానందన్ మరణించిన సందర్భంగా మంగళవారం రామన్నపేట సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వి ఎస్ చిత్రపటానికి పూలమాలవేసి సిపిఎం నాయకులు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ దేశంలో ప్రజారంచకమైన పాలనకు కమ్యూనిస్టు ప్రభుత్వాలకు చుక్కాణిగా ఉన్న కేరళ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసి, దేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నాయకుల్లో అగ్రగన్యులుగా ఉన్న విఎస్ అచ్చుతానందన్ మరణం సిపిఎం ప్రజా పోరాటాలకు తీరని లోటు అని అన్నారు.

ఎమర్జెన్సీ సమయంలో జైలు జీవితాన్ని గడిపి దేశంలో అనేక ప్రజా పోరాటాలకు సారథ్యం వహించిన వి ఎస్ దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. అచ్యుతానందన్ పోరాట స్ఫూర్తితో ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్,కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు,బావండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్, నాయకులు నీల ఐలయ్య, గంటెపాక శివకుమార్, ఎర్ర రవీందర్, మునికుంట్ల లెనిన్, చానకొండ వెంకటేశ్వర్లు, చానకొండ రామచంద్రం, పల్లె సత్యం, గునుగుంట్ల సత్యనారాయణ, పొన్న ఉప్పలయ్య, గుణగంటి మల్లేశం, తరిగొప్పుల వెంకటరెడ్డి, తుర్కపల్లి నరేష్, పొట్లచెరు నాగయ్య, నేమానంది లింగయ్య, జల్లెల మల్లేశం, పల్లె బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి కమిటి ఏకగ్రీవ ఎన్నిక



**రామన్నపేట, జూలై 22 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండల కేంద్రంలో మంగళవారం రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి అఖిలపక్ష సమావేశం ఈ సమావేశానికి పోతరాజు శంకరయ్య అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా హాజరైన గౌరవ అధ్యక్షులు రెబ్బసు రాములు ,అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ రామన్నపేట నియోజకవర్గ సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతామని, అడ్డంకులు రావడం సహజమని, ఆశయం గొప్పదైనప్పుడు ఎలాంటి అడ్డంకులు ఆపలేవని, నియోజకవర్గాన్ని సాధించాలనే ఆకాంక్ష, ఆశయమే ముఖ్యంగా పోరాటాన్ని సాగిస్తామని తెలియజేసారు.ఈ సందర్భంగా రామన్నపేట నియోజకవర్గ సాధన కోసం అఖిలపక్షాల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఏర్పడిన కమిటీని ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా నకిరెకంటి మొఘలయ్య, రెబ్బసు రాములు, అధ్యక్షులుగా బొడ్డుపల్లి లింగయ్య, ప్రధాన కార్యదర్శులుగా కంభంపాటి శ్రీనివాస్ గౌడ్, బండ మధుకర్ రెడ్డి, గౌరవ సలహాదారులు వీరమల్ల రామనర్సింహ గౌడ్, పరిటాల రవి గౌడ్, పోతరాజు శంకరయ్య, గంగాపురం యాదయ్య, ఉపాధ్యాక్షులుగా తాటిపాముల కృష్ణ గౌడ్, కూనూరు కృష్ణ గౌడ్, యండీ.ఫజల్, బందెల అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్లు గా ఎస్కే చాంద్, ఎర్ర రమేష్ గౌడ్, యాదాసు లక్ష్మణ్, వరికల్లు గోపాల్, సహాయ కార్యదర్శులుగా బత్తుల సత్తయ్య, జినుకల నాగరాజు, శ్రీరామోజు నర్సింహ్మా చారి, ఏలూరి రవి, గడ్డం యాదగిరి, ప్రచార కార్యదర్శులుగా జెట్టి శివప్రసాద్, నకిరెకంటి గణేష్, వీరమల్ల ముత్తయ్య, సోషల్ మీడియా ఇన్ చార్జ్ గా నోముల శంకర్, ప్రత్యేక హ్వానితులుగా ముక్కాంల దుర్గయ్య, బొక్క మాధవరెడ్డి, కోశాధికారులుగా బొడ్డు శంకరయ్య, నల్లా వెంకట్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా పెండెం రవీందర్, బొడ్డుపల్లి కాడయ్య, సిల్వేరు తిరుమలేశ్, సిల్వేరు సంజీవ, దండుగుల రాములు, మేడి మల్లేష్, మిర్యాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి:ఏ.ఐ.ఎస్.ఎఫ్




**మోత్కూరు, జూలై 22 (వార్తా వేదిక సూర్య):** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నేడు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని ఏ.ఐ.ఎస్.ఎఫ్. జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు ఏ.ఐ.ఎస్.ఎఫ్.జిల్లా కమిటీ సమావేశం మోత్కూరు మండల కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా శాంతి కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థలను గాలికే వదిలేసిందన్నారు..

గత 3 సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్నా స్కాలర్షిప్, ఫీజురియంబర్స్మెంట్ 8000. వేల కోట్ల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో విడుదల చేయక పోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు దురమౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రియంబర్స్, స్కాలర్‌షిప్ ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా ప్రైవేట్ కళాశాల యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్స్ ఇస్తామని వేధిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

గత బి.ఆర్.ఎస్.ప్రభుత్వం మన ఊరి మనబడి అనే కార్యక్రమం పెట్టి ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉన్న మూత్రశాలలను మరుగుదొడ్లను వంటశాలలను పాత బిల్డింగ్‌లను కూల్చివేసి కొత్తవి కడతామని చెప్పి వదిలేసిందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమ్మ ఆదర్శ కమిటీలు వేసి కనీసం విద్యార్థులకు అందించవల్సిన మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించకపోవడం వల్ల విద్యార్థులు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదన్నారు.

అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని భవనాలు, మరుగుదొడ్లు, మూత్రశాలలు,వంట గదులను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధల విరుద్ధంగా రాష్ట్రంలో కార్పోరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలలో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని, ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రైవేట్ ,కార్పొరేట్ విద్య సంస్థలో పకడ్బందీగా అమలు చేయాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ లో తీర్మానం చేయాలని తదితర డిమాండ్లపై నేడు జరిగే వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బందుకు పిలుపునిచ్చినట్లు శాంతి కుమార్ తెలిపారు. ఈ బంద్‌కు విద్య సంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు మేధావులు సహకరించి విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఏ.ఐ.ఎస్.ఎఫ్.జిల్లా నాయకులు చిప్పలపల్లి వంశీ, టి సాయి చందు తదితరులు పాల్గోన్నారు.

# పేద ప్రజలకు రేషన్ కార్డులు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం



**సంస్థాన్ నారాయణపురం, జూలై 22 (వార్తా వేదిక సూర్య):** 9 సంవత్సరాల పాలనలో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడి ఏ ఒక్క పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల ప్రజలకు రేషన్ కార్డు ఇండ్లను ఇచ్చిన చరిత్ర గత పాలకులకు లేదని. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలుపరుస్తూ ముందుకు సాగుతుందని మాజీ సర్పంచ్ దోనూరి జైపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అక్బర్ అలీ రేషన్ కార్డుల సందర్భంగా పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం పేద ప్రజలను ఏమాత్రం పట్టించుకోకుండా తొమ్మిది సంవత్సరాలు కాలయాపన చేసి ఇండ్లు రేషన్ కార్డులు ఇంటి స్థలాలను ఇవ్వలేదు.

కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ కొద్ది కాలంలోనే ఇచ్చిన వాగ్దానాలను అమలుపరుస్తూ దేశంలోనే మొట్టమొదటి స్థాయిగా అమలుపరిచిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని అన్నారు

బంగారు తెలంగాణ అని భవిష్యత్తు మారుతుందని ఎన్నో మాటలు గొప్పగా చెప్పిన గత ప్రభుత్వ పాలకులు వారి ఆస్తులను కాపాడడం కోసం బంగారు తెలంగాణ అని చెప్పుకొని తిరిగారు కానీ బంగారు తెలంగాణలో ఆకలి కేకలు చావుల ఆర్తనాదాలు వారికి కనిపించలేవు రాష్ట్రం రావణ కాష్టంగా మారిన వేలకొద్దీ ఎకరాల భూములను కొంతమంది వ్యక్తులు స్వాధీన పరుచుకున్న నిమ్మకు నీరతకుండా వివరించారు బంగారు తెలంగాణలో బతుకుదెరువు లేక సరైన పని దొరకక రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అనునిత్యం ఇతర ప్రాంతాలకు వలస పోయి జీవనం సాగించిన అమాయక ప్రజలు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన రేషన్ కార్డులతో ఆనందంగా స్వాగతిస్తున్నారు రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గంలో మరోసారి అన్ని మండలాలలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం కాయం ప్రజలు ప్రజాస్వామ్యవాదులు విద్యార్థులు మేధావులు యువకులు ఒకవైపు ఆలోచన చేస్తున్నారు.

రేవంత్ రెడ్డి సర్కారు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్నికి అధికార పీఠాన్ని కల్పించాలని అన్నారు.


మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఈ మధ్యకాలంలోనే శ్రీశైలం నక్కలగండి ఎత్తిపోతల పథకాన్ని సర్వేలు నిర్వహించి శివన్నగూడెం ప్రాజెక్టును పూర్తి చేసి రాచకొండ ప్రాంతంలో ఆరు టీఎంసీల ప్రాజెక్టు నిర్మాణానికి తలపెడితే ఇక్కడి రైతందానికి దాదాపు 20వేల ఎకరాల భూమికి నీరు అందించే అవకాశం ఉందని సర్వే ద్వారా గుర్తించడం జరిగిందన్నారు రెండు న్నర సంవత్సరంలో పూర్తి అయ్యే అవకాశం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి రత్తిపెల్లి యాదయ్య నోముల మాధవరెడ్డి మానుపాటి సతీష్ శేఖర్ రెడ్డి అంతటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లపై రామచంద్రరావు వాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నేత అవిలిమల్లు డిమాండ్



**మోత్కూరు, జూలై 22 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ఈ రిజర్వేషన్ ప్రక్రియను 9వ, షెడ్యూల్ లోకి చేర్చాలని కేంద్రాన్ని కోరితే బీసీ రిజర్వేషన్లపై భా.జ.పా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు ఈ రిజర్వేషన్లను 9వ, షెడ్యూల్ లోకి చేర్చలేమని ప్రకటనలు ఇవ్వడం ఇది సరైన నిర్ణయం కాదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు అన్నారు. మంగళవారం నాడు ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77సంవత్సరాలు దాటిన బీసీలకు సరైన రిజర్వేషన్ లేక విద్య ,వైద్య ,ఉపాధి రంగాలలో తీవ్రంగా వెనుకబడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని హామీ ఇచ్చి నేడు అమలు చేస్తున్న క్రమంలో భా.జ.పా నాయకులుఈ రిజర్వేషన్లు ప్రక్రియ అడ్డుకునే ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బీసీల రిజర్వేషన్ ప్రక్రియ అడ్డుకుంటే రానున్న స్థానిక, మున్సిపల్, జి.హెచ్.ఎమ్.ఎస్. ఎన్నికల్లో బీసీలు భా.జ.పా.కు. కర్రు కాల్చివాత పెడుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా బీసీల రిజర్వేషన్ ప్రక్రియ పై తప్పుడు ప్రకటనలు చేసిన భా.జ.పా అధ్యక్షుడు రామచంద్రరావు తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని అవిలి మల్లు డిమాండ్ చేశారు.




# ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సమయపాలన పాటించాలి

**వలిగొండ, జూలై 22 (వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించకపోతే చర్యలు తప్పవు అని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆరోగ్యకేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించి మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని అన్నారు.సమయ పాలన పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది ఆసుపత్రిని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రి కి వచ్చిన రోగులను పరీక్షలకు ప్రవేట్ ల్యాబ్ కి పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తేజస్విని, అరుణ, ప్రీతం బాబు, సుశీల, చంద్రయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# విద్యతోనే విజ్ఞానం

**వలిగొండ, జూలై 22 (వార్తా వేదిక సూర్య):** విద్యతోనే విజ్ఞానం, క్రమశిక్షణ అలవడుతుందని మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ కుమార్ అన్నారు. మంగళవారం కళాశాలలో స్టూడెంట్ ఎడ్యుకేషనల్ కెరీర్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అధ్యాపకురాలు గ్లోరీ మృదుల ఆరోగ్యంపై, గోపీనాథ్ కంప్యూటర్ పరిజ్ఞానంపై, డాక్టర్ పరశురాములు సాధారణ విద్యపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లక్ష్మీకాంత్ కుమార్ మాట్లాడుతూ విద్యతోనే ఉన్న స్థానం నుండి ఉన్నత స్థాయికి ఎదగవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు హనీఫ్, వెంకటాచారి, రవి, భిక్షం, మురళి, విజయ్, ఆనంద్, పయిం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ గుడి పునర్నిర్మాణానికి విరాళం అందజేసిన కసరబోయిన లింగయ్య యాదవ్

**వలిగొండ, జులై 22 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని ఆరూరు గ్రామ మధిర అప్పారెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ ముత్యాలమ్మ తల్లి గుడి పునర్నిర్మాణం కోసం ఆరూరు గ్రామానికి చెందిన యాదవ సంఘం అధ్యక్షులు, శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్త కసిరబోయిన లింగయ్య యాదవ్ 5001 రూపాయల విరాళం గుడి పునర్నిర్మాణ కమిటీకి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు



జినుకల దానయ్య, పోలేపాక చెమ్మయ్య, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, మాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య, ఆవుల అంజయ్య, కసిరబోయిన నరసింహ, కసిరబోయిన మహేష్, ఎర్ర స్వామి, నిమ్మల బిక్షపతి, జక్కుల ఐలయ్య, మహేష్,కసిరబోయిన బుజ్జమ్మ, పిన్నింటి శేఖర్ రెడ్డి, సుక్క రామచంద్రం, లింగయ్య, రామచంద్రయ్య, గడ్డల కొమురయ్య, బత్తిని గోపి తదితరులు పాల్గొన్నారు.

# డోన్ బోస్కో హై స్కూల్‌లో ఘనంగా బోనాలు, మెహందీ వేడుకలు

**రామన్నపేట, జూలై 22 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట డోన్ బోస్కో పాఠశాలలో ఆషాడ మాస సందర్భంగా బోనాల పండుగ మరియు మెహందీ (గోరింటాకు) కార్యక్రమాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పోతరాజు వేషాలు వేశారు. విద్యార్థినిలు




బోనాలు ఎత్తుకొని మరియు ఆడ పిల్లలు గోరింటాకు పెట్టుకొని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కరెస్పాండంట్ పీజీవీ చిట్టి బాబు,అకాడమిక్ డైరెక్టర్ పి జనార్దన రావు ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, స్కూల్ టీచర్స్, జి నవీన్ కుమార్, సయ్యద్ ఖదీర్, హీన, బి.విజయలక్ష్మి, హిరణ్మయి, మత్యగిరి, సుజాత, శ్రీకాంత్, జోజప్ప, సునీత,వెంకట్ కాంబ్లె, మహా లక్ష్మి, సుమ,జువేరియా, మాధవి,విజయ్ కుమార్, శ్రీలత, అశ్విని, రేష్మ, వెంకన్న, లింగస్వామి, శ్రీరాం, నర్సయ్య, లక్ష్మి ,అండాలు, సబిత మరియు స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 22/07/2025,** మంగళవారం

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 16,17,555/-**

**శ్రీ స్వామి వారికి 560 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు**

| | |
|---|---|
| కళ్యాణ కట్ట | - 28,000/- |
| ప్రధాన బుకింగ్ | - 70,858/- |
| కైంకర్యములు | - ----- |
| సుప్రభాతం | - 8,100/- |
| బ్రేక్ దర్శనం | - 1,42,800/- |
| వ్రతాలు | - 23,200/- |
| వాహన పూజలు | - 10,700/- |
| VIP దర్శనం | - 2,10,000/- |
| ప్రచారశాఖ | - 8,750/- |
| పాతగుట్ట | - 8,960/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - 2,59,500/- |
| యాదఋషి నిలయం | - 40,440/- |
| సువర్ణ పుష్పార్చన | - 46,516/- |
| శివాలయం | - 8,550/- |
| శాశ్వత పూజలు | - ----- |
| పుష్కరిణి | - 250/- |
| ప్రసాదవిక్రయం | - 6,91,100/- |
| లాకర్స్ | - 340/- |
| అన్నదానం | - 24,547/- |
| ప్రసాద వితరణ | - 4000/- |
| లీజస్ | - --- |
| ఇతరములు | - 30,944/- |








## వింత జంతువు సంచారం

వలిగొండ, జూలై 22 (వార్తా వేదిక సూర్య): మండల పరిధిలోని టేకులసోమారం గ్రామ పరిసరప్రాంతం లోని వ్యవసాయ పొలాలలో వింత జంతువు సంచరించినట్లు ఆనవాలు ఉన్నట్లు రైతులు ఆరోపించారు. గత రెండు, మూడు రోజుల నుండి పెద్ద పెద్ద కాలు అడుగు ముద్రలు ఉన్నట్లు రైతులు తెలిపారు. నక్కగాని, తోడేలు గాని, హైనా గాని కాలు ముద్రలు అయిఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఫారెస్ట్ సిబ్బంది రాగ్యా నాయక్ సంఘటన స్థలాన్ని సందర్శించి కాలు ముద్రలను పరిశీలించారు.

## కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం


సంస్థాన్ నారాయణపురం, జూలై 22 (వార్తా వేదిక సూర్య): రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలను గుర్తించి అర్హులైన వారికి రేషన్ కార్డులు . కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో. ఎం ఆర్ ఓ



ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు అనంతరం వాళ్లు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల పక్షాన నిలబడిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏపూరి సతీష్ మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు దోనూరు జైపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ మానిపాటి సతీష్ నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి సీతారాముల దేవాలయ చైర్మన్ గుత్త శేఖర్ రెడ్డి ప్రభుత్వ అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 25న ఎమ్మెల్యే చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ

మోత్కూరు, జూలై 22 (వార్తా వేదిక సూర్య): ఇటీవల నూతనంగా దరఖాస్తులు చేసుకున్న రేషన్ కార్డుల లబ్ధిదారులందరికీ ఈనెల 24న పట్టణంలోని మీనాక్షి ఫంక్షన్ హాల్ లో రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు తహశీల్దార్ పి.జ్యోతి మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. మండల వ్యాప్తంగా నూతనంగా మంజూరైన 555 రేషన్ కార్డులతోపాటు కొత్తగా కుటుంబసభ్యులను అదనంగా చేర్చిన కార్డులు 1690 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్



చెక్కులు 14 వచ్చినట్లు చెప్పారు. ఉదయం 10జీ00 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని, లబ్ధిదారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## కాంగ్రెస్ పాలన, విద్యావ్యవస్థలో నిధులు కొరత

మోత్కూరు, జూలై 22 (వార్తా వేదిక సూర్య): విద్యావ్యవస్థలో అన్ని రంగాలలో అభిరుచి చేస్తామంటున్న రాష్ట్ర ప్రభుత్వం నిధులు లేక రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రభుత్వ పాఠశాలలు ఇదిలావస్థకు చేరుకున్నాయని బి.ఆర్.ఎస్. జిల్లా నాయకులు , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొణతం యాకుబ్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఏ.పీ. ఐ. డి.సి మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి సర్ సొంత గ్రామమైన దత్తప్పగూడెంలో పాఠశాలల సమస్యలు నెలకొన్నాయని అన్నారు. ఇప్పటికైనా విద్యార్థులకు ఏలాంటి ప్రమాదాలు



జరగకుండా ప్రభుత్వ పాఠశాలలకు నిధులు కేటాయించి అభివృద్ధి చేయవల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ మాతృమూర్తి క్రిష్టమ్మ మృతికి సంతాపం

మోత్కూరు, జూలై 22 (వార్త వేదిక సూర్య): తెలంగాణ ఉద్యమకారుల, రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షులు( కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు) సీనియర్ జర్నలిస్ట్ బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు మాతృమూర్తి ఇటీవల మోత్కూరులో ఆకాల మృతి చెందారు. ఆమె ఆకాల మృతి పట్ల మంగళవారం నాడు మోత్కూరు మాజీ సర్పంచ్ బయ్యాని పిచ్చయ్య, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.









# ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### పేదలు అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు
### ఇందిరమ్మ ఇండ్లలో అవినీతికి తావులేదు
### ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య
### మోటకొండూరు మండలంలో పలు గ్రామాల పర్యటన
### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మోటకొండూరు, జూలై 22 (వార్తా వేదిక సూర్య): అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు, విడుతల వారిగా అందరికి అవకాశం కల్పిస్తున్నట్లు, ఇండ్ల మంజూరు ఎలాంటి అవినీతి అక్రమాలకు తావులేదని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. ఆయన మంగళవారం మోట కొండూరు మండలంలో వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి శంకు స్థాపనలు,ప్రారంభోత్సవాలలో పాల్గొని మాట్లాడుతూ మోటకొండూర్ మండలం నూతనంగా ఏర్పాటు చేసి గత ప్రభుత్వం అభివృద్ధి చేయలేదని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మోటకోండూర్ మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నట్లు, ప్రభుత్వ కార్యాలయాలకు స్వంత



భవనాలు, మార్కెట్ కమిటి, పి ఎ సి ఎస్ బ్యాంక్ లాంటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.కాటేపల్లిలో సిసి రోడ్డు శంకుస్థాపన , ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ,కదిరేని గూడెంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో, ముత్తిరెడ్డి గూడెంలో బస్టాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, చాడలో బీసీ కమ్యూనిటీ హాల్ , స్కూల్ భవనాన్ని, చామాపూర్ లో పాఠశాల ప్రహరీ గోడ పనులకు శంకుస్థాపన చేసి పలువురికి ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ లబ్ధిదారులకు అందజేశారు.తేర్యాలలో సిసిరోడ్లు , వాటర్ ప్లాంట్ ని, పెద్ద బావి, చాకంపల్లిలో గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనం శంకుస్థాపన, అమ్మానాబోలులో అంగన్వాడీ భవనం శంకుస్థాపన చేశారు.. ఇక్కుర్తి గ్రామంలో సీసీ రోడ్డు పనులకు ,అండర్ డ్రైనేజీ పనులకు , పాఠశాల ప్రహరి గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు..ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కృష్ణారెడ్డి తహసిల్దార్ నాగదివ్య, ఎంపీ ఓ చంద్రశేఖర్,హౌసింగ్ ఏఈ రవిచంద్ర,ఎ ఓ రమాదేవి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యేల్లంల సంజీవరెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్,మాజీ జెడ్పిటిసి కొంతం మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాధరాజు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేరళ మాజీ సీఎం సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు
# వి.ఎస్.అచ్యుతానంద్ మృతి సిపిఐ ( ఎం ) పార్టీకి తీరనిలోటు

మోత్కూరు, మోత్కూరు, జూలై 22 (వార్తా వేదిక సూర్య): పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన సీపీఐ(ఎం) పాలిటిబ్యూరో సభ్యులు, కేరళ మాజీ ముఖ్య మంత్రి వి.ఎస్ అచ్యుతానంద్ మరణం సిపిఎం పార్టీ తీరనిలోటని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. మంగళవారం నాడు మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో అచ్యుతానంద్ ఆకాల మృతికి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వెంకటనర్సు మాట్లాడుతూ.... అచ్యు తానందన్ తన చిన్నతనం నుంచే ఉద్యమ లక్షణాలను అలవార్చు కుని విద్యార్థి ,యువజన, కార్మిక, ప్రజా సమస్యలే పరిష్కారం ధ్యేయంగా నిరంతరం ఉద్యమాలు నిర్వర్తించారని ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థి దశ నుంచే అంచలంచెలుగా ఎదిగి 7సార్లు



ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో పాటు ఆయన 2006 నుండి 2011 వరకు కేరళ ముఖ్య మంత్రిగా పనిచేశారని, ఆయన గుర్తు చేశారు. తాను ముఖ్యమంత్రి చేసిన హయాంలో అనేక సంస్కరణలు చేపట్టారని అన్నారు తన చిన్న నాటినుండి చివరి శ్వాస వరకు ఎర్రజెండా నీడలో పోరాటాలు సాగించారని తెలిపారు. కేరళ ప్రజలతో అచ్యుతానందన్ ఎంతో ఆప్యాయతగా ఉంటూ, నిత్యం పేదప్రజల పక్షాన పోరాటాలు సాగించారని చెప్పారు. ఆయన మరణం సిపిఐ (యం) పార్టీ జాతీయ నాయకత్వానికి, (కేరళ సిపిఎం పార్టీకి ) తీరని లోటు అన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, చింతకింది సోమరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, చింతకింది లక్ష్మి, పసునూరి వీరయ్య, గుండు కవిత, జెల్ల శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# జియో ట్యాగ్ కల్గిన ప్రతి చేనేత కార్మికునికి నేతన్న భరోసా, లక్ష రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలి

### చేనేత కార్మిక సంఘం
### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్

మోత్కూరు, జూలై 22 (వార్తా వేదిక సూర్య): రాష్ట్ర లిప్రభుత్వం ప్రకటించిన పద్మశాలి కుటుంబాలకు చెందిన నేతన్న భరోసా లక్ష రుణమాఫి, జియోట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కార్మికునికి ఏలాంటి షరతులు అందించాలని, తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు నేతన్న భరోసా, చేనేత రుణమాఫి పథకాల అమలుకై చౌటుప్పల్ లో నిర్వహించిన అవగాహన సదస్సుకు హాజరైన ప్రిన్సిపాల్ సెక్రెటరీ, చేనేత కమీషనర్ శైలజ రామయ్యర్ కి

జిల్లా చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మోత్కూరు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంగా వ్యాప్తంగా చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని కోరినట్లు తెలిపారు.

చేనేత నేసిన బట్టలను టెస్కో ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక



నిధులు కేటాయించి కార్మికులకు పనికల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మురళీధర్ కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా అధ్యక్షులు గుర్రం నర్సింహ్మా రాష్ట్ర కమిటీ సభ్యులు ముషం నరహరి, వర్కల చంద్రశేఖర్, గణేష్, కర్నాటి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ క్షేత్రాలను పరిశీలిస్తున్న అధికారులు..

మోత్కూరు, జూలై 22 (వార్తా వేదిక సూర్య): జాతీయ నమూన సర్వే సంస్థ, ప్రణాళిక శాఖ, వ్యవసాయ శాఖ అధికారులువి. కీర్తి. జి కృష్ణ, మండల ప్రణాళిక గణాంకల అధికారి ఎం. అశోక్ కుమార్, వ్యవసాయ శాఖ సంయుక్తంగా మండలంలోని పాటిమట్ల గ్రామంలోని మంగళవారం నాడు యాసంగి 2025-2026 పంట కాలానికి సంబంధించి నాలుగు విభాగాలను 20 సర్వే నంబర్లలో పంటల విస్తీర్ణాన్ని క్షేత్రస్థాయిలో ఆ"యా శాఖ అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ఓ . అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్. డి ప్రమోద్. సీనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్ లాక్ శ్రీకాంత్ రెడ్డి,



జిల్లా ఇంఛార్జి వ్యవసాయ అధికారి నీలిమ, ప్రణాళిక శాఖ డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ పి శ్రీనివాస్. మండల రైతులు దొండ సత్తయ్య, బండ రాంరెడ్డి, బండ నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.









## ఎరువుల ఫిర్యాదుల కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ,జూలై 22 (వార్తా వేదిక సూర్య):** నల్గొండ జిల్లాలో ప్రస్తుతం ఎరువుల కొరత లేదని జిల్లా కలెక్టర్ త్రిపాఠి తెలిపారు. వ్యవసాయేతర అవసరాలకు యూరియాను ఉపయోగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని అన్నారు. యూరియాను వ్యవసాయేతర అవసరాలకు మళ్లించే దుకాణ యజమానులు, ఇతరులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఎరువుల సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్ (18004251442)తో పాటు “ఎరువుల ఫిర్యాదుల కేంద్రాన్ని ప్రారంభించారు.

## సాయి సిద్ధార్థ స్కూల్ నందు ఘనంగా గోరింటాకు వేడుకలు..

**దేవరకొండ, జూలై 22 (వార్తా వేదిక సూర్య):** స్థానిక కొండమల్లేపల్లి నందు గల సాయి సిద్ధార్థ పాఠశాల నందు ఆషాడం మాసంలో నిర్వహించే గోరింటాకు పండుగను ఘనంగా విద్యార్థులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల వివాహత చిత్ర రెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆషాడమాసంలో చేతులకు ప్రతి ఒక్కరు గోరింటాకు పెట్టుకోవడానికి గల కారణాలను మరియు గోరింటాకు




విశిష్టత గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోనే చిన్నారులు అందరూ చేతులకు గోరింటాకు పెట్టుకొని అదే విధంగా పాఠశాల నందు పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు అందరూ చేతులకు గోరింటాకు పెట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం శ్రీనివాస్ రెడ్డి రాజశేఖర్ రావు రాణి రాజు శశిరేఖ మమత ధనలక్ష్మి భార్గవి, రాధ తదితర ఉపాధ్యాయురాళ్ళు పాల్గొన్నారు.

## మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో పల్లె నర్సింహకు సన్మాన సభ

**దేవరకొండ, జూలై 22 (వార్తా వేదిక సూర్య):** మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులుగా నియమితులైన పల్లె నరసింహ్మకి మంగళవారం రోజున పి.శ్రీరాములు అధ్యక్షతన ఆత్మీయ అభినందన సన్మాన సభ దేవరకొండ పట్టణంలో ఉన్న స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత పల్లె నర్సింహా మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు మాది గా సమాజంలో అట్టడుగు స్థాయి




నుంచి నేను ఈ స్థాయి కి రావడానికి సహకరించిన సిపిఐ కి గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదములు. అలాగే దేవరకొండ నియోజకవర్గ మాదిగ జేఏసీ సభ్యులు పార్టీలకు అతీతంగా అన్ని, సంఘాలకు అతీతంగా ఇంత ఐక్యతతో, సమిష్టి కృషితో నిలబడడం చాలా సంతోషించదగ్గ విషయం అని కొనియాడారు. త్వరలో దేవరకొండ నియోజకవర్గం నుంచి తెలంగాణ ప్రభుత్వం సహకారంతో మరో సంస్కృత విప్లవం మొదలువ్వాబోతుంది అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అతిదులుగా అంకూరి నర్సింహా, ఎర్ర కృష్ణ జాంభవ్, పొట్ట మురళి, పొట్టేపాక మురళి కృష్ణ,పేర్వాల వెంకటయ్య జగదీశ్వర్,ఎర్ర యాదగిరి, కొమ్ము ఉదయ్, సైదులు, మహేష్, గోవర్ధన్,అదిరాల నగేష్,వస్కుల సత్యనారాయణ, భాస్కర్, గడ్డం శ్రీరాములు, రమేష్ అదిరాల, రమేష్ ఎదుళ్ల ఎల్లయ్య, వెంకటయ్య, నల్ల నర్సింహా, రాజేందర్ రెడ్డి మేకల,రాజశేఖర్ కొమ్ము,అశోక్, ప్రశాంత్, బిక్షపతి, ఆంజనేయులు,వెంకటేష్, దర్శనం విష్ణు,సిగ శ్రీను,పగిడిమర్రి యాదగిరి,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## భువన నిర్మాణాల సర్వే..

**మోత్కూరు, జూలై 22 (వార్తా వేదిక సూర్య):** మున్సిపాలిటీ లలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా పట్టణంలోని 9వ, వార్డులో మున్సిపల్ సిబ్బంది మంగళ వారం నాడు భువన సర్వే చేసి (కొలతల) ను చేసి ఇంటి కొలతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ శ్రవణ్ మున్సిపల్ సిబ్బంది బయ్యని మోహన్, మహేష్, శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.








# మానవ అక్రమ రవాణా చేస్తూ వారితో వెట్టి చాకిరి చేయిస్తే కఠిన చర్యలు తప్పవు

### వెట్టి చాకిరీ చేయిచుకుంటున్న ఏనిమిది మంది నిందితులను అరెస్టు చేసిన జిల్లా పోలీస్ : జిల్లా యస్.పి శరత్ చంద్ర పవర్

**నల్లగొండ,జూలై 22 (వార్తా వేదిక సూర్య):**
గత కొంత కాలంగా కృష్ణ నది పరివాహక ప్రాంతంలో కొందరు చేపల వ్యాపారం చేసే వ్యక్తులు అక్రమంగా ఇతర రాష్ట్రాల నుండి అనగా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గఢ్, మధ్యప్రదేశ్, బిహార్, ఒడిషా రాష్ట్రాల నుండి వ్యక్తులను రవాణా చేసుకొని వారితో వెట్టి చాకిరి చేయించుకుని ఎలాంటి జీతాలు ఇవ్వకుండా వాళ్లను భయానికి గురి చేస్తూ పని సమయ వేళలు పాటించకుండా ఆదిక మొత్తంలో డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో వారితో చేపలు పట్టిస్తూ వెట్టి చాకిరి చేపించుకుంటున్న వ్యక్తుల చెరనుండి , దేవరకొండ సబ్ డివిజన్ పరిధి లో 32 కార్మికులు, 4గురు బాలకార్మికులు, మొత్తం 36 మంది వెట్టిచాకిరి బాధితులను జిల్లా పోలీసు,రెవెన్యూ,చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఇతర అధికారులు సమన్వయంతో బృందాలుగా ఏర్పడి నది పరిపాక ప్రాంతంలోని వ్యక్తులను గుర్తించి రెస్క్యూ చేసి వెట్టి చాకిరి చేయించుకుంటున్న నిందితులను అరెస్ట్ చేసారు.

నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా యస్.పి శరత్ చంద్ర పవర్ కేసు వివరాలను వెల్లడించారు. గుడిపల్లికి చెందిన జబ్బార్ జవహర్ లాల్, రమేశ్ మరియు శివలు వీరి ఏజెంట్లు అయిన రాజు,(హైద్రాబాద్) జగన్, (హైద్రాబాద్) లోకేశ్ (విజయవాడ)లకు ఒక వ్యక్తి కి 1500 చొప్పున కమిషన్ ఇచ్చి హైద్రాబాద్ విజయవాడ నుంచి వలస కార్మికులను నెలకు 15 వేల జీతం, రోజుకి 2 గంటల పని, ఉచిత ఆహారం మరియు మద్యం సరఫరా చేస్తాం అని మబ్బ పెట్టి వారిని అక్కడ నుంచి దేవరకొండ లోని మల్లేపల్లి వరకు పంపుతారు. అక్కడ నుంచి నిందితులు వారి సెల్ ఫోన్ తమ అదినంలో పెట్టుకొని వారిని రాత్రి సమయంలో ద్విచక్ర వాహనాల పైన నేరేడు గుమ్ము పోలీస్



స్టేషన్ పరిధిలోని బాణాలకుంట,వైజాగ్ కాలనీ కి తరలించి వారితో అక్కడ తెల్లవారు జామునా నదిలోకి చేపలు పట్టుటకు పంపేవారు. అలాగే చేపల వలలు లాగుటకు ఉపయోగించుకునేవారు. వీరికి రోజుకు రెండు పూటలా మాత్రమే ఆహారం అందిచేవారు. వీరికి పని బారం ఎక్కువ అయితుంది మేము చేసిన పనికి డబ్బులు ఇవ్వవలసిందిగా కోరగా డబ్బులు ఇవ్వకుండా వీరిని హింసిస్తూ వాతలు పెట్టేవారు. ఇదే విదంగా నిందితులు అయిన ఇషాక్ మరియు సింహాచలం వారి ఏజెంట్ అయిన వెంకన్న (విజయవాడ) (5000 ఒక్కరికీ కమిషన్) కలిసి ఇలాంటి కార్యక్రమాలు చేసేవారు.

పైన తెలిపిన ఏజెంట్లు అయిన రాజు,జగన్,లోకేశ్,వెంకన్నలు కొరకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగింది త్వరలో అదుపులోకి తీసుకొనీ పూర్తి వివరాలు తెలపడం జరుగుతుందన్నారు.

ఎవరైనా వ్యక్తులను అక్రమ రవాణా చేసి వారిని బెదిరించి లేదా గాయపరిచి వారితో ఎలాంటి వేతనాలు ఇవ్వకుండా సమయవేళలు పాటించకుండా పనులు చేయించిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. ఎవరైనా బాల బాలికలను పనిలో పెట్టుకున్న చిన్న పిల్లలతో వెట్టి చాకిరీ చేయించుకున్న చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098, ఉమెన్ హెల్ప్ లైన్ నంబర్ 181, చైల్డ్ కేర్ వారికి సమాచారం ఇవ్వాలి అని ఎస్పీ కోరారు. ఈ ఆపరేషన్ ను దేవరకొండ ఎ ఎస్పి మౌనిక పర్యవేక్షణలో డిండి, కొండమల్లేపల్లి సిఐ లు మరియు గుడిపల్లి, నేరేడు గుమ్ము , గుర్రంపోడ్ ఎస్సై రెవెన్యూ, చైల్డ్ కేర్, చైల్డ్ లైన్ , సి డబ్ల్యు సి బృందం మరియు నేరేడుగొమ్ము పోలీసు స్టేషన్ సిబ్బంది పి.మహేశ్, ఆర్.రాజు, వి.పి.ఓ ప్రశాంత్, వై.నరేందర్ రెడ్డి తదితరులు జిల్లా ఎస్పీ అభినందించారు.

# వన మహెూత్సవం కింద మొక్కలు నాటడాన్ని వేగవంతం చేయాలి

**జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లకు అవసరమైన ఇసుక వివరాల పై నివేదిక సమర్పించాలి**

**పాఠశాలల్లో శానిటేషన్, ఆరోగ్య కమిటీలను ఏర్పాటు చేయాలి-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.**

**నల్లగొండ,జూలై 22 (వార్తా వేదిక సూర్య):**
పారిశుద్ధ్యం, ఆరోగ్య విషయాలపై పాఠశాల స్థాయి మొదలుకొని మండల, జిల్లా స్థాయి లో శానిటేషన్, హెల్త్ కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బిసి సంక్షేమ ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ ,ఎస్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు లు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో ఆయా అంశాలపై సమీక్ష నిర్వహిస్తూ జిల్లాలో వనమహోత్సవం కింద మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, ఈ అంశంపై ప్రతిరోజు పర్యవేక్షించాలని, ప్రత్యేకించి ఈత చెట్లు ఎక్కువగా నాటాలని ఆదేశించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు అవసరమైన ఇసుక వివరాలపై తక్షణమే నివేదిక సమర్పించాలని గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ను ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పెంచాలన్నారు. స్టోన్ క్రషర్ ధరలు నిర్ధారించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ను ఆదేశించారు.

పాఠశాల పరిధిలో పారిశుద్ధం, ఆరోగ్యానికి సంబంధించి జిల్లా, మండల, పాఠశాల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆయా సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో, మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలల్లో అత్యవసరమైన సివిల్ పనులకు





సంబంధించి ప్రతిపాదనలు పంపించాలని ఆర్సిఓలను ఆదేశించారు. ఆయా పాఠశాలలకు గుడ్ల సరఫరా విషయమై శుక్రవారం నాటికి టెండర్లను పూర్తిచేయాలని, అలాగే సంక్షేమ శాఖకు సంబంధించి ఎయిడ్స్ అప్లియన్సెస్ విషయంలో వివరాలు సమర్పించాలని సంక్షేమ అధికారిని చెప్పారు. అంతకుముందు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భూ భారతి కింద వచ్చిన దరఖాస్తులలో సాధ్యమైనన్ని ఆగస్టు 14 వరకు పరిష్కరించాలన్నారు..

ఇందిరమ్మండ్లకు సంబంధించి కొన్ని జిల్లాలలో ఇసుక. ఇబ్బంది ఉందని,ఇసుక అందుబాటులో ఉన్న జిల్లాలు ఇతర జిల్లాలకు ఇసుక సరఫరా చేయాలని చెప్పారు. ఇసుకకరణంగా ఎక్కడ ఇందిరమ్మ ఇండ్లు ఆగరాదన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు నిరుపేదలనే ఎంపిక చేయాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్దిదారుల ను గుర్తించాలన్నారు. రాష్ట్ర బి సి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహిళల ఉచిత బస్సు పథకం కింద 200 కోట్ల మహిళలు ప్రయాణం చేసి 6700 కోట్లు చెల్లించిన సందర్భంగా ఈ నెల 23 న రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు నిర్వహించాలన్నారు. అటవీశాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వనమహోత్సవం కింద రాష్ట్ర వ్యాప్తంగా ఒకరోజు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పెద్ద ఎత్తున మొక్కలు నాటలన్నారు.

పెద్ద మొక్కలు నాటాలన్నారు. రాష్ట్ర ఎస్ సి ఎస్ టి ,సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ దివ్యంగుల కు ఎయిడ్స్ అప్లయెన్సెస్కై లబ్దిదారులను గుర్తించి జాబితా పంపాలన్నారు. అధన్పు కలెక్టర్లు జె.శ్రీనివాస్,నారాయణ్ అమిత్,సంబంధిత జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫెరెన్సు కు హాజరయ్యారు.

# గురుకులాలు అంటే అంత చిన్నచూపు ఎందుకు రేవంత్ సార్.?

**పిట్టల రాలిపోతున్న గురుకుల పిల్లలు పట్టించుకోని సదరు కార్యదర్శులు**

**52 గంటల్లో తెలంగాణ గురుకులాలలో 8 మంది విద్యార్థులు మృత్తి**

**విద్యాశాఖ మంత్రిగా విఫ్లమైన రేవంత్ రెడ్డి**

**తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్**

**నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు గ్యార యాదగిరి**

**దేవరకొండ, జూలై 22 (వార్తా వేదిక సూర్య):**
సూర్యాపేట జిల్లా నడిగూడెం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో పదో తరగతి విద్యార్థినీ తనుషా, మహాలక్ష్మి, ఆత్మహత్య మహబూబ్నగర్ జిల్లా మల్దకల్ ఇంటర్ చదవడం ఇష్టం లేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన హరికృష్ణ అనే ఇంటర్ విద్యార్థి స్టేషన్ ఘనపూర్ మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ లో వాకింగ్ చేస్తుండగా గుండెపోటు వచ్చి కిందపడి పడ్డ విద్యార్థిని హాస్పిటల్ కి తరలించి చికిత్స పొందుతూ మృతి చెందిన మనితేజ అనే విద్యార్థి యువకుడి వేధింపులకు భరించలేక వికారాబాద్ జిల్లా పరిగి మండలం యాబాజిగూడకు చెందిన కేజీబీవీ విద్యార్థిని ఆత్మహత్య పాలమాకుల కేజీబీవీ లో పదో తరగతి చదువుతున్న రవీంద్ర వయసు (16) అనే విద్యార్థిని యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేటలో గురుకులములో సరైన వసతులు లేక ఉండడం ఇష్టం లేక వసతి గృహం పైనుంచి దూకి పారిపోయేందుకు ప్రయత్నించి ప్రాణాలు కోల్పోయిన సంధ్య అనే విద్యార్థిని యాదాద్రి భువనగిరి జిల్లా గుండాలలో ఆశ్రమ పాఠశాలలో నాలుగు రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతూ బాన్ ప్రకాష్ (13) సంవత్సరాలు అనే విద్యార్థి వృత్తి అసిఫాబాద్ గిరిజన ఆశ్రమ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం జాయిన్ అయి ఈనెల 11న ఇంటికి రాగా తల్లిదండ్రులు కళాశాలకు




వెళ్ళమని చెప్పగా పోనని ఇంటి వద్దే ఉండి ఉదయము ఇంటి నుండి బయటికి వెళ్లి గ్రామ సమీపంలోని చెట్టుకు ఉరేసుకున్న సుర్వం శేఖర్ వయసు (17) అనే విద్యార్థి. సూర్యాపేట జిల్లా నడిగూడెం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో పదో తరగతి విద్యార్థి ఆత్మహత్య మునగాల మండలం కల కోవాకు చెందిన తనుజగా గుర్తింపు. దేవరకొండ నియోజకవర్గం ఆశ్రమ పాఠశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఇలా ఎన్నో పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కావడం జరుగుతుంది. ఇలా చెప్పుకుంటూ పోతే ఎందరో విద్యార్థుల భవిష్యత్తుతో ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు. అదే మళ్లీ పునరావృత్తం అయితే రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు, రాష్ట్ర రోకోలు చేసి, ఈ ప్రభుత్వము మెడలు వంచక తప్పదని గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు గ్యార యాదగిరి ప్రకటనలో హెచ్చరించారు.

## గంజాయి, డ్రగ్స్, బెట్టింగ్ యాప్‌లకు విద్యార్థులు, యువకులు దూరంగా ఉండాలి

**- నల్గొండ డి.ఎ.స్పి శివరాంరెడ్డి**

**నల్లగొండ, జూలై 22 (వార్తా వేదిక సూర్య):**
గంజాయి, డ్రగ్స్ మరియు మత్తుపదార్థాలకు ఆన్లైన్ బెట్టింగ్స్, లోన్ యాప్‌లకు విద్యార్థులు, యువకులు దూరంగా ఉండాలని నల్గొండ డిఎస్పీ శివరామరెడ్డి పిలుపునిచ్చారు. డి.వై.ఎఫ్.ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఈనెల 24 నుంచి ఆగస్టు02 వరకు నిర్వహించే సైకిల్ యాత్రకు సంబంధించిన పోస్టర్ ను డి.వై.ఎఫ్.ఐ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. సమాజ మార్పు కోసం, డ్రగ్స్ ను గంజాయిని అరికట్టాలని జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర చేస్తున్న డివైఎఫ్ఐ కమిటీకి అభినందనలు తెలియజేశారు. ప్రస్తుతం సమాజాన్ని డ్రగ్స్ అనే మహమ్మారి పట్టిపీడిస్తుందని ఈ మహమ్మారిని అరికట్టడానికి పోలీస్ శాఖ అనేక రకాలుగా చర్యలు తీసుకుంటున్న సంగతి గుర్తు చేశారు. తెలిసి తెలియకుండా ఆన్లైన్ బెట్టింగ్ యాప్లలో డబ్బులు పెట్టి పోవడం వల్ల ఆత్మహత్యలు చేసుకుని అనేకమంది యువకులు 30ఏళ్ల లోపు వాళ్లు రాష్ట్ర వ్యాప్తంగా చనిపోయిన సంఘటనను గుర్తు చేశారు. ఎలాంటి లోన్ యాప్ లకు, బెట్టింగ్ యాప్ లకు విద్యార్థులు, యువకులు అలవాటు పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. విద్యార్థులు, యువకులు చెడు మార్గంలో ప్రయాణించడం వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అయిపోయి ఆర్థికంగా, మానసికంగా నష్టపోవడం జరుగుతుందని తెలియజేశారు. డ్రగ్స్ గంజాయిని రవాణా చేస్తున్న వారిపై, నిషేధిత యాప్లను ప్రమోట్ చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని వారిపై ఉక్కు పాదం మోపుతామని




హెచ్చరించారు. మండలంలో ఎక్కడనైనా గంజాయి సేవిస్తున్నటు వంటి సమాచారం ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కార్యదర్శి గుండాల నరేష్ ,పట్టణ అధ్యక్షులు పాలాధి కార్తీక్, కమిటీ సభ్యులు జి.రఘువరన్, కిరణ్, సుక్మార్, తరుణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం చేయూత

## రూ.10 కోట్ల రుణాలు పంపిణీ : ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



**చౌటుప్పల్, జూలై 22 (వార్త వేదిక సూర్య):** ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు చేయూత నిస్తుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాలకు బ్యాంకుల ద్వారా మంజూరు చేసిన రూ.10 కోట్ల రుణాలను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్వయం సహాయక సంఘాలకు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా అందజేసిన రుణాలను స్వయం సహాయక సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో శేఖర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల తహసీల్దార్ వీరాబాయి, మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, పబ్బు రాజు గౌడ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, బొడిగె అరుణ బాలకృష్ణ, కొయ్యడ సైదులు గౌడ్, బత్తుల విప్లవ్, మొగుదాల రమేష్ గౌడ్, బండమీది మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి

### చేనేత, జౌళి, హస్తకళల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయర్



**చౌటుప్పల్, జూలై 22 (వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ పథకాలను చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని చేనేత, జౌళి, హస్తకళల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయర్ తెలిపారు. చౌటుప్పల్ పట్టణంలోని పద్మావతి ఫంక్షన్ హాల్ నందు తెలంగాణ ప్రభుత్వం చేనేత కార్మికులకు అమలు చేస్తున్న తెలంగాణ నేతన్న భరోసా, తెలంగాణ నేతన్న భద్రత, తెలంగాణ నేతన్న పొదుపు, రుణమాఫీ పథకాలపై చేనేత, జౌళి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయర్ మాట్లాడుతూ నేతన్న భరోసా పథకం యొక్క విధివిధానాలను వివరిస్తూ చేనేత కార్మికుడు సంవత్సర కాలంలో కనిష్టంగా నాలుగు వార్పులు అనగా 28 చీరలు నేసి వాటిపై తెలంగాణ హ్యాండ్లూమ్ లేబుల్ను అంటించి సహాయ సంచాలకుల కార్యాలయానికి తెలియజేస్తే ప్రతి చేనేత కార్మికుడికి రూ. 18వేలు వారి అనుబంధ కార్మికులకు రూ. 6వేలు చొప్పున వారి ఖాతాలో నేరుగా జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రుణమాఫీ, నేతన్న భద్రత గురించి చేనేత కార్మికులకు అవగాహన కల్పించారు.

ఈ అవగాహన సదస్సులో చేనేత, జౌళి శాఖ అదనపు సంచాలకులు బి.శ్రీనివాస్ రెడ్డి,సంయుక్త సంచాలకులు బి ఇందుమతి, రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ బి.పద్మ, యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ సంచాలకులు ఎ శ్రీనివాస్, నల్లగొండ జిల్లా సహాయ సంచాలకులు ఎస్ ద్వారక, ఆ శాఖ డివోలు, ఎ.డి.ఓ లు, ఉమ్మడి నల్గొండ జిల్లాలోని చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ అచ్యుతానందన్ మృతి పార్టీకి తీరని లోటు



**తుర్కపల్లి, జూలై 22 (వార్త వేదిక సూర్య):** కామ్రేడ్ అచ్యుతానందమూర్తి పార్టీకి తీరని లోటని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. మంగళవారం రోజున తుర్కపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆఫీసులో కామ్రేడ్ అచ్యుతానందన్ మృతికి సంతాపం తెలియజేస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ కేరళ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ వి ఎస్ అచ్యుతానందన్ కమ్యూనిస్టు ఉద్యమంలో అత్యుత్తమ నాయకుడు కేరళ తో పాటు వివిధ ప్రాంతాలలో జరిగిన వివిధ పోరాటాలకు నాయకత్వం వహించిన సమర్థుడైన నాయకుడని తాను పని ప్రారంభించిన అశ్విన్వాల్ కంపెనీలో కొబ్బరి కార్మికులను సంఘటితం చేయడం ద్వారా ఆయన తొలిసారిగా ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో పోరాటాలు నడిపి కార్మికులకు అండగా నిలబడ్డారని అన్నారు. భూస్వాములచే దారుణమైన దోపిడికి గురవుతున్న కొట్టనాడులోని వ్యవసాయ కార్మికులతో కలిసి పని వారి హక్కుల కొరకు నిలబడ్డారని అన్నారు

కేరళ అసెంబ్లీకి 7 పర్యాయాలు ఎన్నికయ్యారని రెండు పర్యాయాలు ప్రతిపక్ష నాయకుడిగా పని చేశారని 2006 నుండి 2011 వరకు ముఖ్యమంత్రిగా పని చేశారని ముఖ్యమంత్రి ఆయన పదవీకాలం అంతా శ్రామికులు పేదల సంక్షేమం కోసమే పని చేశారని ఆయన జీవితకాలం అంతా కార్మికులు వ్యవసాయ కూలీలు కొరకు సామాజిక సమస్యల పరిష్కారం కోసమే అనేక ఉద్యమాల కు నాయకత్వం వహించిన గొప్ప నాయకుడని వారి మరణం ప్రజా ఉద్యమాలకు సిపిఎం పార్టీకి తీరని లోటు అని వారి మృతికి జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక సంతాపాన్ని తెలియజేస్తు న్నామని అన్నారు ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొక్కొండ లింగయ్య సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం సిపిఎం నాయకులు బరిగే రాములు సిఐటియు నాయకులు సోమల్ల గణేష్ జ్వాల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శమూర్తి అచ్యుతానందన్

### - ఎండి జహంగీర్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు




**యాదాద్రి భువనగిరి, జూలై 22 (వార్త వేదిక సూర్య):** కేరళ మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ మరణం దేశ రాజకీయ చరిత్రలో ఒక మరపురాని దిగ్భ్రాంతిని గురిచేసిందని ఆదర్శ మూర్తిగా అచ్యుతానందన్ వెలిగారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ అన్నారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం వారు మాట్లాడుతూ కమ్యూనిస్టు తొలిదశ నాయకునిగా, కార్మిక వర్గ దృక్పథంతో కార్మిక పక్షపాతిగా పేద వర్గం నుండి కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగారని కమ్యూనిస్టు విలువలకు కట్టుబడి ఉండి అనేక ఆటుపోట్లను ఎదురుదాడులను ఎదుర్కొని పార్టీని కాపాడడంలో కీలక పాత్ర పోషించారని వారు అన్నారు.

నేటి తరం కమ్యూనిస్టులకు అచ్యుతానందన్ ఆదర్శమూర్తిగా ఉన్నారని వారి ఆశయాల కోసం నేటితరం యువత ప్రజా ఉద్యమాలలో పాల్గొని ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని వారు అన్నారు. అదేవిధంగా దేశంలో మతోన్మాదం అనేకరకాలుగా దాడి చేస్తున్న ఇలాంటి పరిస్థితులలో అచ్చుతానందం లాంటి గొప్ప నాయకులు లేకపోవడం పార్టీకి నాయకత్వానికి తీరని లోటు అని వారు అన్నారు. వీరితోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాయ కృష్ణ, బోలగాని జయరాములు, గడ్డం వెంకటేష్, నాయకులు పల్లెర్ల అంజయ్య, కొండమడుగు నాగమణి, బందెల ఎల్లయ్య, వనం రాజు, వల్లబుదాసు రాంబాబు, గడ్డం వాణి తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు ఎరువుల అమ్మకాలు

### - అన్నదాతలను నిలువునా దోచుకుంటున్న డీలర్లు
### - తప్పును కప్పిపుచ్చేలా తెల్లకాగితాల్లో బిల్లులు
### - చర్యలు తీసుకోవాలంటూ అన్నదాతల డిమాండ్



**చెన్నూర్, జూలై 22 (వార్త వేదిక సూర్య):** యూరియా కొరతలను ఆసరాగా చేసుకొని అన్నదాతలను నిలువునా దోచుకుంటున్న వ్యవహారం చెన్నూరు మండలం సుబ్బరాం పల్లి గ్రామంలో వెలుగుచూసింది. ప్రభుత్వ నిర్ణీత ధరలకే డీలర్లు అమ్మకాలు చేపట్టాలని నిబంధనలు ఉన్నప్పటికీ అట్టి నిబంధనలను తుంగలో తొక్కి ఒక్కో యూరియా బస్తాపై 50రూపాయల నుండి 80రూపాయల వరకు అదనంగా అన్నదాతల వద్ద వసూలు చేస్తున్నట్లు రైతులు వాపోతున్నారు. సుబ్బరాం పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఫర్టిలైజర్ షాపు నిర్వాహకుడికి అంగరాజ్ పల్లి గ్రామంలో హాకా సెంటరు ఉండగా, సబ్సిడీ ద్వారా రైతులకు అందించాల్సిన ఎరువులను పక్కదారి పట్టిస్తూ సుబ్బరాం పల్లి షాపు ద్వారా అధిక ధరలకు ఎరువుల అమ్మకాలు నిర్వహిస్తున్నారని, బిల్లులు సైతం తెల్లకాగితాల్లో ఇస్తూ యదేశ్చగా జీరో దందా నిర్వహిస్తున్నారని, మండల కేంద్రానికి సమీపంలో ఉన్న గ్రామంలోనే ఫర్టిలైజర్ షాపు నిర్వాహకులు భారీగా రైతులను దోచుకుంటున్నా సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా అధిక ధరలకు ఎరువుల అమ్మకాలు నిర్వహిస్తున్న ఫర్టిలైజర్ షాపు నిర్వాహకులపై శాఖా పరమైన చర్యలు తీసుకొని, నిర్ణీత ధరలకే అన్నదాతలకు ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతు న్నారు. ఈ విషయమై చెన్నూరు ఏడీఏ బానోత్ ప్రసాద్ ను వివరణ కోరగా, అధిక ధరలకు ఎరువుల అమ్మకాలు నిర్వహిస్తే ఊరుకోబోమని, సంబంధిత ఫర్టిలైజర్ షాపుపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.






# ఆర్టీసీ బస్సులు పునరుద్ధరించాలని ఆర్ఎంకు వినతి

**చౌటుప్పల్, జూలై 22 (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ పట్టణం నుండి వయా మందోళ్ళగూడెం మీదుగా వలిగొండ కు గతంలో నడిపించి నిలిపివేసిన నార్కట్పల్లి బస్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని కోరుతూ మంగళవారం మందోల్లగూడెం గ్రామ మాజీ సర్పంచ్ నెట్టు యాదయ్య ఆధ్వర్యంలో ఆర్టీసీ నల్లగొండ డిపో రీజినల్ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. చౌటుప్పల్ నుంచి వయా మందోళ్ళగూడెం మీదుగా వలిగొండ కు నడిపిన ఆర్టీసీ బస్సును గత 6 నెలలుగా మందొల్లగూడెం కు రాకుండా నడిపించడం వలన కాలేజీ విద్యార్థులు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని, విద్యార్థులు, ప్రయాణికుల సౌకర్యార్థం ఆ బస్సును యథావిధిగా మళ్ళీ మందోళగూడెం గ్రామము మీదుగా నడిపించాలని, ఈ బస్సును పునరుద్ధరించడం వలన తూర్పు గూడెం, మందోల్లగూడెం, సింగరాయచెర్వు, కుట్లగూడెం గ్రామాల ప్రజలకు, విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ బస్సు లేకపోవడం వలన కళాశాల విద్యార్థులు చౌటుప్పల్ కు రాలేక ఇబ్బందులు పడుచున్నారు. ఆడపిల్లలు చదువులు మానేస్తున్నారని, ఆ బస్సును పునరుద్దారించి ఇబ్బందులను తొలగించాలని మాజీ సర్పంచ్ యాదయ్య ఆర్ఎం ను కోరారు. ఆయన వెంట గ్రామస్తులు ఉల్పే రవికుమార్ తదితరులు ఉన్నారు.

# దళితుల భూములు దళితులకే ఇవ్వాలి

**తుర్కపల్లి, జూలై 22 (వార్త వేదిక సూర్య):** తుర్కపల్లి మండలం గోపాలపురం గ్రామంలో దళితుల భూములు దళితులకే ఇవ్వాలని ఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఆ గ్రామ దళితలతో కలిసి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందుధర్నా నిర్వహించి మెమొండము సమర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా ధర్నాను ఉద్దేశించి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ వేషాల అశోక్ సిపిఐ మండల కార్యదర్శి సిలువేరు దుర్గయ్యలు మాట్లాడుతూ తుర్కపల్లి మండలం




గోపాలపురం గ్రామంలో సర్వే నెంబర్ 8 9 లలో 1 .20 భూమి లావాని పట్టా భూమి దళితులకు గత కొన్ని సంవత్సరాల క్రితము పట్టాలు ఇవ్వడం జరిగింది అట్టి భూమి దళితుల ఆధీనంలోనే ఉన్నది ప్రస్తుతం కొంతమంది ఆ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు ఇట్టి భూమిని నిరుపేదలైన వందమంది దళిత కుటుంబాలకు ఇండ్లు కట్టుకోవడానికి తల వంద గజాలు చొప్పున ఏర్పాటు చేసి ఇందిరామ్మ ఇండ్లు మంజూరు చేయాలని కబ్జాలకు గురికాకుండా చూసి దళితులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వల్లపు భగవంతు కాశ బోయిన పెద్దలు డొంకెని మల్లయ్య పాండాల బిక్షపతి మోత్కుపల్లి రాములమ్మ అయ్యగళ్ళ హేమలత మోత్కుపల్లి మల్లమ్మ మోత్కుపల్లి పోచమ్మ మౌత్ కు పెల్లి రేణుక సునీత కొండమడుగు రాజయ్య దుర్గమ్మ బాలేశ తదితరులు పాల్గొన్నారు.

# 31 వరకు ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు



**తుర్కపల్లి, జూలై 22 (వార్త వేదిక సూర్య):** ఓపెన్ స్కూల్ అడ్మిషన్లకు ఈనెల 31 వరకు ముగుస్తుందని తుర్కపల్లి ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ ఆర్ శ్రీనివాస్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ పి బిక్షమయ్యలు తెలిపారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వారు మాట్లాడుతూ మండలంలోని యువతీ, యువకులు చదువును మధ్యలో ఆపేసిన వారు ఓపెన్ స్కూల్ ద్వారా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పదవ తరగతిలో ప్రవేశాలను పొంది ఉత్తీర్ణులయ్యే సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. పదవ తరగతిలో ప్రవేశాన్ని పొందగోరు వారు జనన ధ్రువీకరణ పత్రము, ఆధార్ కార్డు తో పాటు రెండు ఫోటోలతో సంప్రదించాలని కోరారు. ఈ నెల 31 తో గడువు ముగుస్తుందని అన్నారు.

# ఘనంగా శీతల భవాని పండుగ

**తుర్కపల్లి, జూలై 22 (వార్త వేదిక సూర్య):** తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో మంగళవారం శీతల భవాని పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శీతల అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పాడి పంటలు సమృద్ధిగా పండాలని, పిల్లాపాపలను చల్లగా చూడాలని అమ్మవారిని ప్రార్థించారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బద్దు నాయక్, మాజీ సర్పంచ్ మహేందర్ నాయక్ ,బిజెపి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శత్రు నాయక్, హీరా లాల్, పట్టు, సంతోష్ ,నరేందర్ ,అమర్ ,శంకర్, తండావాసులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# "థాంక్యూ డియర్" సాంగ్ లాంచ్

తోట శ్రీకాంత్ కుమార్ రచన దర్శకత్వంలో పప్పు బాలాజీ రెడ్డి నిర్మాతగా మహాలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్ పై త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం థాంక్యూ డియర్. ధనుష్ రఘుముద్రి, హెబ్బా పటేల్,



రేఖా నిరోషా ముఖ్యపాత్రలో కనిపిస్తూ వీర శంకర్ , నాగ మహేష్ , రవి ప్రకాష్ , ఛత్రపతి శేఖర్ , బలగం సుజాత , సంక్రాంతి ఫేమ్ శ్రీనివాస్ నాయుడు తదితరులు కీలకపాత్రలు ఈ చిత్రంలో పోషించనున్నారు. సుభాష్ ఆనంద్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించగా పి ఎల్ కే రెడ్డి డిఓపిగా పనిచేశారు. ఇటీవలే ఈ చిత్ర టీజర్ ను సెన్సేషనల్ డైరెక్టర్ వివి వినాయక్ లాంచ్ చేయడం జరిగింది. కాగా నేడు ఈ చిత్రంలోని తొలి గీతం 'చిక్కక చిక్కిన గుమ్మ'ను రాకింగ్ స్టార్ మంచు మనోజ్ చేతుల మీదగా లాంచ్ చేయడం జరిగింది. ఈ పాటను నిర్మాత బాలాజీ రెడ్డి స్వయంగా రాయగ శ్రీచరణ్ ఈ పాటకు తన స్వరాన్ని జోడించారు.

ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ... "ఈరోజు థాంక్యూ డియర్ చిత్రం నుండి నా ద్వారా తొలి పాటను విడుదల చేయడం నాకు చాలా సంతోషకరంగా ఉంది. తమ్ముడు ధనుష్ రఘుముద్రికి ఆల్ ద బెస్ట్. నాన్నగారి దగ్గర నుండి మీ కుటుంబం మాకు ఎంతో సన్నిహితులు. డైరెక్టర్, ప్రొడ్యూసర్, మ్యూజిక్ డైరెక్టర్ ఇంకా ఇతర చిత్ర బంధం అందరికీ ఆల్ ద బెస్ట్. థాంక్యూ డియర్ చిత్రం గొప్ప విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అన్నారు. నిర్మాత బాలాజి రెడ్డి మాట్లాడుతూ... "మంచు మనోజ్ గారి చేతుల మీదుగా మా చిత్రం థాంక్యూ డియర్ నుండి పాట విడుదల చేయడం జరిగింది. మాకు సపోర్టు చేసినందుకుగాను మనోజ్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. సినిమా కూడా మంచి హిట్ అవుతుంది అని కోరుకుంటున్నాను" అన్నారు.


# నేటి నుంచి 'పెద్ది' నెక్స్ట్ షెడ్యూల్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'పెద్ది' కోసం తన బెస్ట్ ఎఫర్ట్స్ పెడుతున్నారు. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమా ఫస్ట్ షాట్ గ్లింప్స్ తో దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రం కీలకమైన, లెన్తీ షెడ్యూల్ రేపు ప్రారంభం కానుంది. ఈ కీలకమైన ఫేజ్ కి ముందు రామ్ చరణ్ ఈ పాత్ర కోసం నెవర్ బిఫోర్ అవతార్ లోకి మారారు. పవర్‌ఫుల్ లుక్‌కి ఫిట్ అవడానికి ఫిజికల్ గా ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు. కంటిన్యూగా కసరత్తులు చేస్తూ, డెడికేషన్‌తో ఫిజిక్‌ను సాలిడ్ గా తీర్చిదిద్దుకున్నారు. జిమ్‌లో తీసిన ఫోటో చూస్తే... రగ్డ్ బీర్డ్, ముడివేసి వేసిన జుట్టు, స్ట్రాంగ్ బాడీతో లుక్ అదిరిపోయింది. ఈ మార్పు కేవలం లుక్ కోసమే కాదు, పాత్రపై అతని అంకితభావానికి నిదర్శనం. గ్రీక్ గాడ్ లా కనిపిస్తున్న చరణ్ రెగ్యులర్ మోడ్ వదిలేసి బీస్ట్ మోడ్‌లోకి ఫుల్ గా మారిపోయారు. చరణ్ పుట్టిన రోజు మార్చి 27న విడుదల కానున్న పెద్ది, తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులలో ఒకటిగా ఇప్పటికే సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇప్పుడు చరణ్ ఇంటెన్స్ ట్రైనింగ్ చేస్తుండడంతో, ఫ్యాన్స్ లో చాలా క్యూరియాసిటీ నెలకొంది.

# గరివిడి లక్ష్మిగా అదరగొట్టిన ఆనంది

భారీ స్థాయి సినిమాలతో అలరించే పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కి చెందిన లెజెండరీ జానపద గాయని గరివిడి లక్ష్మి కథని ప్రేక్షకులు ముందుకు తీసుకొస్తుంది. గరివిడి లక్ష్మి పాత్రలో ఆనందీ మెరుస్తోంది. గౌరి నాయుడు జమ్ము ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. బుర్రకథలు చెప్పడమే కాదు, ఓ ఉద్యమంగా మార్చిన లక్ష్మి జీవితాన్ని ఈ సినిమా చూపించబోతోంది. టీజీ విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్న 'గరివిడి లక్ష్మి' ఓ పాటతో వేలాది హృదయాల్లో నిలిచిపోయిన లెజెండరీ జానపద గాయని జీవితాన్ని రిక్రియేట్ చేస్తోంది. తాజాగా విడుదలైన గ్లింప్స్ వింటేజ్ వైబ్ తో అదిరిపోయింది. ఊరి స్టేజీలు, జనం కేరింతలు, ఫోక్ ఐకాన్ గా నిలిచిన గరివిడి లక్ష్మి ఎంట్రీతో గ్లింప్స్ నెక్స్ట్ లెవల్ కి వెళ్ళింది.



లక్ష్మిగా ఆనందీ పెర్ఫార్మెన్స్ అద్భుతంగా వుంది. 15 ఏళ్లలో 10,000 స్టేజీలను తాకిన గాయనీ జీవితాన్ని రిక్రియేట్ చేసింది. ఆమె పాటలు వింటూ ఎదిగిన 90స్ తరం మళ్లీ అలానే ఫీల్ అవుతుంది. ఆడియో క్యాసెట్లు హాట్ కేకుల్లా అమ్ముడైపోయిన రోజులను గుర్తు చేస్తుంది. చరణ్ అర్జున్ అందించిన నేపథ్య సంగీతం ఆ విజువల్స్‌ని మరింత ఎలివేట్ చేసింది. పాటలు, సంగీతం, ఆర్ట్- ఇవన్నీ కలసి ఈ గ్లింప్స్‌ని అద్భుతంగా మార్చాయి. 'గరివిడి లక్ష్మి' మన ఊరి పాటలు, అనుభూతులు, మన మూలాల నుంచి వచ్చే ఆత్మగౌరవానికి సెల్యూట్ లాంటి సినిమా. ఈ సినిమా సినిమాటోగ్రఫీని జె. ఆదిత్య. ప్రస్తుతం సినిమా షూటింగ్ జోరుగా జరుగుతోంది.



## రిషబ్ శెట్టి 'కాంతార చాప్టర్ 1'

# షూటింగ్ పూర్తి

రాజకుమార, కెజిఎఫ్, సలార్, కాంతార వంటి మైల్ స్టోన్ చిత్రాలతో ప్రశంసలు పొందిన నిర్మాణ సంస్థ హొంబాలే ఫిల్మ్స్, ప్రస్తుతం అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌లలో ఒకటైన కాంతార చాప్టర్ 1 ను రూపొందిస్తోంది. రిషబ్ శెట్టి ప్రధాన పాత్ర పోషించడమే కాకుండా దర్శకత్వం కూడా వహిస్తున్నారు. ఈ చిత్రం ఇప్పటికే అద్భుతమైన ఫస్ట్ లుక్, బర్త్ డే స్పెషల్ పోస్టర్ తో ట్రెమండస్ రెస్పాన్స్ తెచ్చుకుంది. నిర్మాతలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంతార చాప్టర్ 1 మేకింగ్ వీడియోను విడుదల చేశారు. దాదాపు 250 రోజుల షూటింగ్, మూడు సంవత్సరాల కష్టం అంతా మిక్స్ అయిన ఈ వీడియో ఒక సినిమాటిక్ ఫెస్టివల్‌లా కనిపిస్తుంది.

కేవలం బీహైండ్ ది సీన్స్ అనిపించకుండా సినిమా పుట్టిన తీరుని అద్భుతంగా చూపించారు. విభిన్న భూభాగాలు, కాంప్లెక్స్ సెటప్‌లలో పనిచేసే భారీ టీం కలిగి ఉన్న ఈ వీడియో రిషబ్ శెట్టి డెడికేషన్‌కు ట్రీబ్యూట్ లా వుంది. సినిమాకి సంగీతాన్ని అందిస్తున్న బి. అజనీష్ లోకనాథ్ ఆల్రెడీ తన స్పిరిచువల్ టచ్ తో అద్భుతం అనిపించారు. డివోషనల్ విజువల్స్ ను ఆర్ట్ డైరెక్టర్ వినేష్ బంగ్లాన్ అద్భుతంగా డిజైన్ చేశారు. సినిమాటోగ్రఫీ విషయంలో అరవింద్ కాశ్యప్ వర్క్ కూడా ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తోంది.

## స్పోర్ట్స్ | SPORTS

## టెస్టు క్రికెట్ చరిత్రలో

# ఐసీసీ సంచలన మార్పులు

**టెస్టు క్రికెట్ చరిత్రలో సంచలనం**


**సంచలన మార్పులకు సిద్ధమైన ఐసీసీ**

**12 జట్లతో రెండు గ్రూపులుగా విభజించి టెస్టులు**

**డబ్ల్యూటీసీ 2027- 29 నుంచి అమలయ్యే అవకాశం**

**ఈ ఏడాది చివరకల్లా పూర్తి స్థాయి నిర్ణయం**

టెస్టు క్రికెట్ చరిత్రలో ఐసీసీ సంచలన మార్పులకు సిద్ధమైంది. 12 జట్లతో రెండు గ్రూపులుగా విభజించి టెస్టులు నిర్వహించాలని యోచిస్తోంది. జై షా నేతృత్వంలో సింగపూర్ వేదికగా జరిగిన సమావేశంలో ఐసీసీ టెస్టు క్రికెట్‌పై దృష్టి పెట్టింది. సంజోగ్ గుప్తా నేతృత్వంలోని వర్కింగ్ గ్రూప్ ఈ ఏడాది చివరినాటికి సిఫార్సులు చేయనుంది. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ జట్లు డివిజన్-1లో ఉండే అవకాశం ఉంది. రాబోయే మూడు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు ఇంగ్లండ్ ఆతిథ్యం ఇవ్వనుంది. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) 133 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలోనే అత్యంత విప్లవాత్మక మార్పు దిశగా అడుగులు వేస్తోంది. టెస్టు క్రికెట్‌ను రెండు గ్రూపులుగా విభజించేందుకు ఒక వర్కింగ్ గ్రూప్‌ను కూడా



ఏర్పాటు చేసింది. ఐసీసీ ఛైర్మన్ జై షా , సీఈఓ సంజోగ్ గుప్తా నేతృత్వంలో జరిగిన తొలి వార్షిక సర్వసభ్య సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నారు. ఎనిమిది మంది సభ్యులతో కూడిన వర్కింగ్ గ్రూప్ ఈ ఏడాది చివరి నాటికి ఐసీసీకి సిఫార్సులు సమర్పించనుంది. మొత్తం 12 జట్లను రెండు గ్రూపులుగా విభజించనున్నారు. అందులో ఒకదాంట్లో ఆరు, మరోదాంట్లో ఆరు లెక్కన రెండు డివిజన్లుగా విభజించి టెస్టు క్రికెట్ ఆడించనున్నారు. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ)లో ప్రస్తుతం తొమ్మిది జట్లు మాత్రమే పాల్గొంటున్నాయి. డబ్ల్యూటీసీ 2027-29 సైకిల్ నుంచి రెండు గ్రూపులు ఆడనున్నాయి. ఐపీఎల్ బ్రాడ్‌కాస్టర్ జియోస్టార్ నుంచి ఇటీవల ఐసీసీకి వచ్చిన సంజోగ్ గుప్తా ఈ వర్కింగ్ గ్రూప్‌కు ఛైర్మన్‌గా వ్యవహరించనున్నాడు. ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు సీఈఓ రిచర్డ్ గోల్డ్, ఆస్ట్రేలియా క్రికెట్ సీఈఓ టాడ్ గ్రీన్బర్గ్ కూడా ఈ కమిటీలో సభ్యులుగా ఉండటం విశేషం. ఈ రెండు డివిజన్ల విషయం కూడా 2024 జనవరిలో మహిళల యాషెస్ సిరీస్ సమయంలో క్రికెట్ ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు మధ్య చర్చల్లో వచ్చిందే. ముఖ్యంగా ఆస్ట్రేలియా ఈ కొత్త ఫార్మెట్‌కు ఎక్కువ ఆసక్తి చూపుతోంది. భారత్, ఇంగ్లండ్ ఆస్ట్రేలియా జట్లతో మూడు సంవత్సరాలకు రెండు సార్లు ట్రై సిరీస్ ఆడించేలా కూడా ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్ ప్రకారం భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌తో పాటు దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, శ్రీలంక జట్లు డివిజన్ -1లో ఉండే అవకాశం ఉంది. డివిజన్ -2లో పాకిస్తాన్, వెస్టిండీస్, బంగ్లాదేశ్‌తో పాటు ఐర్లాండ్, అఫ్ఘనిస్తాన్, జింబాబ్వే జట్లు డివిజన్ -2లో ఉండనున్నాయి. అయితే ఈ ప్రతిపాదన ముందుకు వెళ్లాలంటే 12 ఐసీసీ ఫుల్ మెంబర్స్‌లో 2/3వ వంతు మద్దతు కచ్చితంగా కావాలి. సింగపూర్ వేదికగా జరిగిన ఈ సమావేశంలో రాబోయే మూడు వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌కు ఇంగ్లండే ఆతిథ్యం ఇవ్వనున్నట్లు నిర్ణయం తీసుకున్నారు. రానున్న డబ్ల్యూటీసీ ఫైనల్ భారత్‌లో నిర్వహించాలని కోరినప్పటికీ అది నెరవేరలేదు. ఈ సమావేశంలోనే టీ20 ఛాంపియన్స్ లీగ్/ వరల్డ్ క్లబ్ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌పై కూడా చర్చలు జరిగినా ఇంకా పూర్తి స్థాయిలో అధికారిక ప్రతిపాదన రాలేదు.

## గాయాలతో కీలక

# ప్లేయర్లు దూరం!

**ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ సింగ్ లకు గాయాలు**

**ఫిట్ నెస్ సాధించని రిషబ్ పంత్**

**దారుణంగా విఫలమవుతున్న కరుణ్ నాయర్**

**భారత్ కనీసం డ్రా చేసుకోవడం కష్టమే!!**

**మాంచెస్టర్‌లో నేటినుండి నాలుగో టెస్టు**



భారత్, ఇంగ్లాండ్ మధ్య నాలుగో టెస్ట్ మ్యాచ్ బుధవారం ప్రారంభం కానుంది. ఇప్పటివరకూ జరిగిన మూడు టెస్టుల్లో 2 ఆతిథ్య ఇంగ్లాండ్ నెగగ్గా, భారత్ ఒక మ్యాచ్ లో విజయం సాధించింది. ఇప్పుడు రెండు జట్లు మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో తలపడనున్నాయి. అయితే రికార్డులు భారత్ కు అంత సానుకూలంగా లేవు. భారత జట్టు ఇప్పటివరకూ మైదానంలో ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా నెగ్గలేదు. ఇటీవల రెండో టెస్టులోనే అదే మాట వినిపించింది. కానీ యువ ఆటగాళ్లతో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ జట్టుకు అద్భుత విజయాన్ని అందించాడు. నాలుగో టెస్టు జరగనున్న మాంచెస్టర్ లోనూ అదే సీన్ రిపీట్ చేయాలని టీమిండియా భావిస్తోంది. లేకపోతే నాలుగో టెస్ట్ ఓడితే భారత్ సిరీస్



చేజారిపోతుంది. ఓవైపు తర్వాత టెస్టులో విజయాల గురించి కంటే ఎవరు గాయపడ్డారు, ఎవరు అందుబాటులో ఉంటారు అనేది హాట్ టాపిక్గా మారింది. ఇప్పటికే గాయంతో ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ సింగ్ ఈ టెస్టుకు అందుబాటులో ఉండరు. రిషబ్ పంత్ విషయానికొస్తే ఫిట్ నెస్ లేదు. భారత్ లో అరుదైన ఆటగాడిగా ఉన్న ట్రిపుల్ సెంచరీ వీరుడు కరుణ్ నాయర్ దారుణంగా విఫలమవుతున్నాడు. ఇలా ఆడితే జట్టు విజయాలు కాదు కదా, కనీసం డ్రా చేసుకోవడం కష్టమే.నాల్గవ టెస్ట్‌లో రిషబ్ పంత్ ఆడటం కష్టమని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. అతడు ఫిట్ నెస్ సమస్యతో బాధ పడుతున్నాడు. ఒకవేళ మాంచెస్టర్ టెస్టులో పంత్ బరిలోకి దిగితే కేవలం బ్యాటర్‌గా ఆడనున్నాడు. ధ్రువ్ జురెల్ కీపింగ్ బాధ్యతలు తీసుకునే అవకాశం కూడా ఉంది. ప్రస్తుతం యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్ ఓపెనింగ్ చేస్తూ జట్టుకు మంచి స్కోర్లు అందిస్తున్నారు. ఆ తర్వాత నెం.3లో కొత్త కుర్రాడు సాయి సుదర్శన్‌కు అవకాశం దొరుకుతుంది. అయితే, రిషబ్ పంత్ ప్లేయింగ్ ఎలెవన్ లో కాకపోతే వీరిలో ఒకరికి జట్టులో చోటు దక్కుతుంది. మాంచెస్టర్ టెస్ట్‌లో శార్దూల్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్‌లలో ఎవరికి ఛాన్స్ అనేది ప్రశ్నగా మారింది. వాస్తవానికి, పిచ్ మీద గడ్డి ఉంది. అంటే ఇక్కడ ఫాస్ట్ బౌలర్లకు పిచ్ నుంచి సహకారం దొరుకుతుంది. కానీ సుందర్ మూడవ టెస్ట్‌లో బాగా రాణించాడు. దీనిని మనం విస్మరించలేము. కనుక సుందర్ ప్లేయింగ్ లెవన్ లో చోటు దక్కించుకుంటే శార్దూల్ కు మరోసారి నిరాశే.ఫస్ట్ క్లాస్ క్రికెట్లో ఓ మ్యాచ్ ఇన్నింగ్స్ లో 10కి 10 వికెట్లు తీసిన ఘనత అన్షుల్ కంబోజ్ సొంతం. ఇంగ్లాండ్ లో ఆటగాళ్ల గాయాలు, ప్రస్తుత పరిస్థితిని చూస్తే ఈ యువ ఫాస్ట్ బౌలర్‌కు అరంగేట్రం చేసే అవకాశం దొరుకుతుందని మాజీ క్రికెటర్లు సైతం భావిస్తున్నారు. ఆకాష్ దీప్ మ్యాచ్ ఫిట్‌గా లేకపోతేనే కంబోజ్ ప్లేయింగ్ లెవన్ లో భాగమవుతాడు. ఆకాష్‌దీప్ పూర్తిగా ఫిట్‌గా ఉంటే, అన్షుల్ కాంబోజ్ అరంగేట్రం వాయిదా పడుతుంది.

**నాల్గవ టెస్ట్ కోసం టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్ అంచనా:**

యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), సాయి సుదర్శన్, కరుణ్ నాయర్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), జడేజా, శార్దూల్ ఠాకూర్/ వాషింగ్టన్ సుందర్, సిరాజ్, జస్ప్రీత్ బుమ్రా , అన్షుల్ కంబోజ్/ ఆకాష్‌దీప్.


Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**